




RNI : APBIL/2023/86665

# రాయల్ జర్నలిజం

ద్వి భాషా దినపత్రిక

ROYAL JOURNLISAM

గుంటూరు, సంపుటి : 02 సంచిక : 150 | గురువారం 10 - 7 - 2025 | చీఫ్-ఎడిటర్ : చల్లా శ్రీనివాసరావు | పేజీలు : 8 | వెల : రూ.2-00

GUNTUR VOL-02 ISSUE - 150 CHIEF EDITOR : CHALLA SRINIVASA RAO 10 THURSDAY JUNE 2025 PAGES : 8 Rs :2-00


## పాశమైలారం ఘటన.. ఆ 8మంది చనిపోయినట్లే!



హైదరాబాద్: సిగాచీ పరిశ్రమ ప్రమాదం విషయంలో అధికారులు కీలక నిర్ణయం తీసుకున్నారు. ఈ ఘటనలో 8 మంది ఆచూకీ లభించడం కష్టమేనని నిర్ణయానికి వచ్చారు. రాహుల్, శివాజీ, వెంకటేష్, విజయ్, అఖిలేష్, జస్టిన్, రవి, ఇర్ఫాన్‌లు పూర్తిగా కాలి బూడిదైపోయి ఉంటారని భావిస్తున్నారు. ఆచూకీ లభించని ఆ 8 మంది చనిపోయినట్లుగా అధికారులు ప్రకటించారు. అంత్యక్రియలకు సంబంధించిన కార్యక్రమాలు చేసుకోవాలని వారి కుటుంబ సభ్యులకు సూచించారు. ఆచూకీ తెలిస్తే సమాచారమిస్తామని బాధిత కుటుంబాలకు తెలిపారు. డీఎన్ఏ గుర్తింపు ప్రక్రియ కొనసాగుతుందన్నారు. సంగారెడ్డి జిల్లా పాశమైలారంలోని సిగాచీ పరిశ్రమలో జరిగిన దుర్ఘటనలో ఇదివరకు 44 మృతదేహాలు గుర్తించిన విషయం తెలిసిందే.

# మంత్రులు అక్కడ ఫెయిల్ ? కేబినెట్లో బాబు అసంతృప్తి..!



అమరావతి: ఏపీలో ఇవాళ జరిగిన కేబినెట్ భేటీలో పలు కీలక అంశాలపై సీఎం, మంత్రులు చర్చించారు. అనంతరం పలు ప్రతిపాదనలకు కేబినెట్ ఆమోదం తెలిపింది. అదే సమయంలో ప్రధాన అజెండా పూర్తయిన తర్వాత రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకుంటున్న పరిణామాలపై కేబినెట్లో మంత్రులతో సీఎం చంద్రబాబు చర్చించారు. ఈ సందర్భంగా మంత్రులపై చంద్రబాబు అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజాగా చోటు చేసుకున్న పలు పరిణామాల్ని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా మంత్రుల దృష్టికి తెచ్చారు. ఓ మహిళా ఎమ్మెల్యేను (వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి)ని వైసీపీ నేతలు కించపరిస్తే వెంటనే మంత్రులు ఎందుకు స్పందించలేదని సీఎం అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. మంత్రులెవ్వరూ సంతృప్తికరంగా పనిచేయట్లేదని సీఎం వ్యాఖ్యానించినట్లు సమాచారం. రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలపై నిత్యం ప్రతీ మంత్రీ అప్రమత్తంగా ఉండాలని బాబు కోరారు. మరోవైపు రాష్ట్రంలో నిత్యావసరాల ధరలు గణనీయంగా తగ్గించామని మంత్రులకు సీఎం చంద్రబాబు తెలిపారు. నిత్యావసర ధరలు తగ్గించి ప్రజలకు లబ్ధి చేకూర్చడంలో మంత్రివర్గ ఉపసంఘం బాగా కృషి చేసిందని కితాబిచ్చారు. అయితే చేసిన మంచిని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో మాత్రం విఫలమయ్యారని తెలిపారు. ఏపీలో ఏ నిత్యావసర వస్తువు ధర ఎంత మేర తగ్గిందో కేబినెట్?లో సీఎం మంత్రులకు స్వయంగా చదివి వినిపించారు. అటు ఇండోసోల్? సంస్థకు భూములు వద్దని రైతులను రెచ్చగొట్టించిందే జగన్ అని, అదే జగన్ పరిశ్రమలు తరలిపోతున్నాయ్ అంటూ తన మీడియాలో తప్పుడు రాతలు రాయిస్తున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. కాబట్టి వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని మంత్రులకు చంద్రబాబు దిశానిర్దేశం చేశారు.

## నా పాలనకు నోబెల్ బహుమతి ఇవ్వాలి: అరవింద్ కేజ్రీవాల్



న్యూఢిల్లీ : ఢిల్లీలో ముఖ్యమంత్రిగా తాను అందించిన పాలనకు గాను తనకు నోబెల్ బహుమతి ఇవ్వాలని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) జాతీయ కన్వీనర్, ఢిల్లీ మాజీ సీఎం అరవింద్ కేజ్రీవాల్ అన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా తాను ఎంతో అభివృద్ధి చేశానని ఆయన స్పష్టం చేశారు. పంజాబ్‌లోని మొహాలీలో బుధవారం జరిగిన ఒక బహిరంగ సభలో ఆయన ప్రసంగించారు. "ఢిల్లీలో మా ప్రభుత్వం అధికారంలో ఉన్నంత కాలం మమ్మల్ని సరిగ్గా పనిచేయనీయకుండా అడ్డుకున్నారు. అయినా ఎంతో పనిచేశాం. నేను చేసిన పనులకు, నా పాలనకు గాను నాకు నోబెల్ బహుమతి ఇవ్వాలని నేను భావిస్తున్నాను" అని కేజ్రీవాల్ పేర్కొన్నారు. బీజేపీ పాలనలో ఉన్న మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా తమ మొహల్లా క్లినిక్‌లను బుల్డోజర్లతో కూల్చివేశారని ఆయన ఆరోపించారు. "మేం ఎన్నో కష్టాల మధ్య మొహల్లా క్లినిక్‌లు కడితే, వాళ్లు ఐదు క్లినిక్‌లను కూల్చివేశారు. దీనివల్ల వాళ్లకు ఏం లభించింది?" అని ఆయన ప్రశ్నించారు. గత నాలుగు నెలలుగా ఢిల్లీలో తమ పాలనాధికారాలు తగ్గిన తర్వాత, బీజేపీ అధికారంలోకి వచ్చాక పరిస్థితి దారుణంగా తయారైందని కేజ్రీవాల్ విమర్శించారు. "ప్రస్తుతం ఢిల్లీ ప్రజలకు ఆప్ విలువ తెలుస్తోంది. బీజేపీ పాలనలో మొహల్లా క్లినిక్‌లు మూతపడుతున్నాయి. ఆసుపత్రుల్లో ఉచిత మందులు, పరీక్షల సౌకర్యం ఆగిపోయింది. నగరం అంతా చెత్తతో నిండిపోయింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. తమ ప్రభుత్వం ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 20 వేల లీటర్ల ఉచిత నీటిని అందించిందని గుర్తుచేశారు. విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చామని తెలిపారు. దేశంలో రాజకీయ చర్చల స్వరూపాన్నే తాము మార్చేశామని, ఒకప్పుడు ప్రైవేటీకరణ గురించే మాట్లాడిన వారు ఇప్పుడు ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల గురించి చర్చిస్తున్నారని ఆయన వివరించారు.

## ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సిగ్గుచేటు.. పురందేశ్వరి ఫైర్



అమరావతి: కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిని ఉద్దేశించి వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై కేంద్రమంత్రి, రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి తీవ్రస్థాయిలో మండిపడ్డారు. ప్రసన్నకుమార్ రెడ్డి వ్యాఖ్యలు సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునేలా ఉన్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళలను కించపరిచేలా మాట్లాడటం వైకాపా నాయకులకు ఒక అలవాటుగా మారిపోయిందని పురందేశ్వరి విమర్శించారు. ఒక మహిళా శాసనసభ్యురాలిపై ఇంతటి అనుచిత వ్యాఖ్యలు చేయడం దారుణమని అన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి తక్షణమే తన వ్యాఖ్యలను వెనక్కి తీసుకుని, ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డికి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు సహజమే అయినా, వ్యక్తిగత దూషణలకు, ముఖ్యంగా మహిళల గౌరవానికి భంగం కలిగించే మాటలకు తావులేదని పురందేశ్వరి స్పష్టం చేశారు. వైసీపీ నాయకత్వం ఇలాంటి నేతలపై చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు.

## మహిళలను అవమానిస్తే సహించం..

### వైసీపీపై భువనేశ్వరి తీవ్ర ఆగ్రహం



అమరావతి: వైసీపీ నేత ప్రసన్నకుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు మహిళల పట్ల ఆ పార్టీకి ఉన్న ద్వేషాన్ని, వ్యతిరేక మనస్తత్వాన్ని బయటపెట్టాయని నారా భువనేశ్వరి తీవ్రస్థాయిలో విమర్శించారు. ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై చేసిన అవమానకరమైన వ్యాఖ్యలను తాను తీవ్రంగా ఖండిస్తున్నానని, ఆమెకు తన పూర్తి సంఘీభావం ప్రకటిస్తున్నానని బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ... "మహిళల పట్ల వైసీపీ నేతల తీరు అత్యంత సిగ్గుచేటు. సమాజంలో ఇలాంటి వ్యాఖ్యలకు ఏమాత్రం స్థానం లేదు" అని అన్నారు. మహిళలను ఉద్దేశించి అవమానకరమైన పదాలు వాడినంత మాత్రాన వారి విలువ ఏమాత్రం తగ్గదని స్పష్టం చేశారు. మన సంస్కృతి, సంప్రదాయాలు స్త్రీల గౌరవాన్ని ఎప్పుడూ ఉన్నత స్థానంలో నిలబెట్టాయని గుర్తుచేశారు. స్త్రీల గౌరవానికి భంగం కలిగించే ఏ ప్రయత్నాన్నైనా ప్రతి ఒక్కరూ ముక్తకంఠంతో ఖండించాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలకు మద్దతుగా, వారి గౌరవాన్ని కాపాడటానికి అందరం ఐక్యంగా నిలబడాల్సిన అవసరం ఉందని భువనేశ్వరి చెప్పారు.

# నెక్స్ట్ నా ప్రభుత్వమే.. గుర్తుంచుకోవాలన్న జగన్..!



అమరావతి: ఏపీలో వైసీపీ అధినేత వైఎస్ జగన్ ఇవాళ తీవ్ర ఉద్రిక్తతల మధ్యే చిత్తూరు జిల్లా బంగారుపాళ్యంలో గిట్టుబాటు ధర లేక అల్లాడుతున్న తోతాపురి మామిడి రైతులని పరామర్శించారు. జగన్ టూర్ సందర్భంగా పోలీసులు భారీగా ఆంక్షలు విధించినా.. వాటిని లెక్కచేయకుండా జనం కూడా అంతే భారీగా తరలివచ్చారు. దీంతో వారిని అదుపు చేయలేక పోలీసులు చేతులెత్తేసిన పరిస్థితి కనిపించింది. ఈ నేపథ్యంలో రైతుల్ని పరామర్శించిన జగన్ .. చంద్రబాబు ప్రభుత్వంపై ఫైర్ అయ్యారు. ఇవాళ బంగారుపాళ్యం మార్కెట్‌యార్డును సందర్శించిన జగన్.. మామిడి రైతులను కలిసి, వారి సమస్యలు ఆరా తీశారు. మామిడి రైతులను నిరంకుశంగా నియంత్రించారని జగన్ ఆరోపించారు. మామిడి రైతులను ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, ప్రభుత్వాన్ని నిద్ర లేపేందుకు ఇక్కడికి వచ్చానని తెలిపారు. జగన్ వస్తున్నాడని తెలిసి, ఇక్కడ 2 వేల మంది పోలీసులను మోహరించి, రైతులను రానీయకుండా అడ్డుకున్నారన్నారు. రైతులు ఇక్కడికి రాకుండా బెదిరించారని, చివరకు టూవీలర్లపై వచ్చిన వారిని కూడా అడ్డుకున్నారన్నారు. ఇక్కడికి కేవలం 500 మంది మాత్రమే రావాలని ఎందుకు అన్నారని, ఎందుకీ ఆంక్షలని ప్రశ్నించారు. అయినా ఇక్కడికి వేల మంది రైతులు వచ్చి, వారి ఆవేదన చెప్పుకున్నారని జగన్ తెలిపారు. వరికి కూడా ధర లేదని, కనీసం రూ.300కు తక్కువకు అమ్ముకుంటున్నారని, పెసర, జొన్న, చివరకు మామిడి రైతులకు కూడా కనీస గిట్టుబాటు ధర రావడం లేదని జగన్ ఆరోపించారు. ఒక్క మన రాష్ట్రంలో తప్ప, వేరే రాష్ట్రంలో అయినా కిలో మామిడి రూ.2కి దొరుకుతుందా అని ప్రశ్నించారు. ఎందుకు ధర లేదని ప్రభుత్వాన్ని జగన్ ప్రశ్నించారు. ఇదే మామిడికి మా ప్రభుత్వ హయాంలో కిలో రూ.22 నుంచి రూ.29 వరకు అమ్ముకున్నారని గుర్తుచేసారు. ఏటా మామిడి కొనుగోలు ఉంటుందని, దాన్ని మే మొదటి వారంలో మొదలుపెట్టాలని, కానీ, ఆ పని ఎందుకు చేయలేదని జగన్ ప్రశ్నించారు. జూన్ రెండో వారం తర్వాత మామిడి కొనుగోలు చేయడంతో.. మొత్తం పంట మార్కెట్‌ను ముంచెత్తిందని, దీంతో కంపెనీలు ధరలు తగ్గించాయని ఆరోపించారు. దీంతో మామిడి రైతులకు దిక్కు తోచడం లేదన్నారు. చిత్తూరు జిల్లాలో 52 పల్ప్ కంపెనీలు ఉన్నాయి, కానీ రైతులకు ధర రావడం లేదన్నారు. కంపెనీలు మామిడి కిలోకు రూ.8 ఇస్తుంటే, ప్రభుత్వం మరో రూ.4 చొప్పున ఇస్తోందని చెబుతున్నారని, మరి ఇక్కడ ఆ ధరకు ఎంత పంట అమ్ముడుపోయిందని అడిగారు. అదే పొరుగున్న ఉన్న కర్ణాటకలో కుమారస్వామి కేంద్రానికి లేఖ రాస్తే.. కిలో మామిడి రూ.16 చొప్పున కొన్నారన్నారు. వైసీపీ హయాంలో కిలో మామిడి రూ.29 కి కొంటే, ఇప్పుడు కనీసం రూ.12 కూడా రావడం లేదన్నారు. ఇంకా రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ కూడా అందడం లేదని, నాడు ఆర్బీకే వ్యవస్థ ప్రతి అడుగులో రైతులకు తోడుగా ఉండేవని, కానీ, ఈ ప్రభుత్వం ఆ వ్యవస్థను నిర్వీరం చేసిందని జగన్ విమర్శించారు. ఇవాళ అన్ని వ్యవస్థలునిర్వీర్యమయ్యాయన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం మొద్దు నిద్ర వదలాలని, మొత్తం పంటను ప్రభుత్వం స్వయంగా కొనుగోలు చేసి, మామిడి రైతులను ఆదుకోవాలని జగన్ కోరారు. లేని పక్షంలో రైతుల పక్షాన నిలబడి పోరాడుతామని జగన్ హెచ్చరించారు. దాదాపు 1200 మంది రైతులను అదుపులోకి తీసుకున్నారని, ఇక్కడ ఒకరి తల పగలగొట్టారని, అసలు మీరు మనుషులేనా అని అడిగారు. ఎవరికి ఏ సమస్య వచ్చినా జగన్ పలుకుతున్నాడని, మిర్చి, పొగాకు, మామిడి రైతుల సమస్యలపై జగన్ మాత్రమే మాట్లాడుతున్నాడని, ఇంకా ఎవరికి ఏ సమస్య వచ్చినా, జగన్ ముందు ఉంటున్నాడని తెలిపారు. వచ్చేది జగన్ ప్రభుత్వమే, ఇది గుర్తు పెట్టుకోండని తెలిపారు.

## విజయవాడ లెనిన్ సెంటర్ పేరు మార్చాలి

### భాజపా ఏపీ అధ్యక్షుడు మాధవ్



విజయవాడ: భాజపా రాష్ట్ర అధ్యక్షుడిగా పీవీఎన్ మాధవ్ బుధవారం బాధ్యతలు చేపట్టారు. విజయవాడలోని పార్టీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన బాధ్యతలు స్వీకరించారు. ముందుగా తుమ్మలపల్లి కళాక్షేత్రం నుంచి భాజపా కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. లెనిన్‌సెంటర్‌లో విశ్వనాథ సత్యనారాయణ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. లెనిన్‌సెంటర్ పేరు మార్చి విశ్వనాథ సత్యనారాయణ పేరు పెట్టాలని ఈ సందర్భంగా మాధవ్ డిమాండ్ చేశారు. భారత దేశానికి ఎలాంటి సంబంధం లేనప్పుడు లెనిన్ పేరు పెట్టాల్సిన అవసరమేంటని ప్రశ్నించారు. నూతన అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన మాధవ్‌కు పార్టీ సీనియర్ నేతలు దగ్గుబాటి పురందేశ్వరి, సోము వీర్రాజు, సత్యకుమార్, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తదితరులు అభినందనలు తెలిపారు.

# మెగా పీటీఎం కార్యక్రమంలో ప్రతి తల్లిదండ్రి పాల్గొని విజయవంతం చేయాలి: జిల్లా కలెక్టర్ షణ్మోహన్

కాకినాడ(జూలై 9 : రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా ఈ నెల 10న జిల్లావ్యాప్తంగా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు, ఎయిడెడ్ యాజమాన్యాలోని పాఠశాలలో, జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్యాసంస్థల్లో నిర్వహిస్తున్న మెగా తల్లిదండ్రుల – ఉపాధ్యాయుల సమావేశాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పిలుపునిచ్చారు. బుధవారం కాకినాడ కలెక్టరేట్ లో మెగా పీటీఎం2.0 కార్యక్రమం, ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ, జాతీయ జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్షిప్ (అండర్–19), కు సంబంధించి జిల్లా అధికార యంత్రంగా నుంచి చేస్తున్న ఏర్పాట్ల వివరాలను జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయుల సమావేశం నిర్వహించి వెల్లడించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పాత్రికేయులను ఉద్దేశించి మాట్లాడుతూ జిల్లాలోని 1260 ప్రభుత్వ, 596 ప్రైవేటు, 20 ఎయిడెడ్ వెరసి 1876 పాఠశాలల్లో 2,78,932 మంది విద్యార్థులు చదువుతున్నారన్నారు. అదేవిధంగా 141 ప్రభుత్వ, ప్రైవేటు జూనియర్ కళాశాలు, సాంకేతిక విద్య సంస్థల్లో 45,344 మంది విద్యార్థులు చదువుతున్నారని, వీరందరి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, ప్రజా ప్రతినిధులు భాగస్వామ్యంతో ఈ కార్యక్రమాన్ని ఉత్సవ స్థాయిలో నిర్వహించేందుకు జిల్లాలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ వివరించారు. స్కూల్ మేనేజ్మెంట్ కమిటీలు, పేరెంట్ టీచర్ అసోసియేషన్లు, ప్రధానోపాధ్యాయులు ఆధ్వర్యంలో నిర్వహించే ఈ కార్యక్రమాలను నియోజకవర్గం ప్రత్యేక అధికారులు, మండల అధికారులు విద్యాశాఖ అధికారులకు పర్యవేక్షణ బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు. మెగా పీటీఎం నిర్వహణ నిమిత్తం కాకినాడ కలెక్టరేట్లో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామని 9వ తేదీ నాటికే అన్ని సన్నాహక ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించినట్లు ఆయన తెలిపారు. మెగా పీటీఎం 2.0 కార్యక్రమం సంబంధించి ఇప్పటికే జిల్లావ్యాప్తంగా విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఆహ్వానాలు అందించారన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రతి ఒక్క విద్యార్థి యొక్క విద్యా, వికాస ప్రగతితో పాటు ఆరోగ్యం పరిస్థితిని తల్లిదండ్రులకు వివరించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రాముఖ్యంగా పచ్చదనం, పర్యావరణ పరిరక్షణలో విద్యార్థులను ప్రోత్సహిస్తూ ఏక్ పేడ్ మా కేం నామ్ కార్యక్రమంలో ప్రతి విద్యార్థి తమ తల్లికి గుర్తుగా ఒక మొక్కను నాటి కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. మెగా పీటీఎం కార్యక్రమం వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన యాప్ లో నమోదు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ.:జిల్లా కలెక్టర్

విశాఖపట్నం ఆర్మీ రిక్రూటింగ్ ఆఫీస్ ఆధ్వర్యంలో ఆగస్టు 3 నుంచి 20వ తేదీ వరకు కాకినాడ జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు. శ్రీకాకుళం నుంచి కృష్ణా జిల్లా వరకు గల 13 జిల్లాలతో పాటు యానంకు చెందిన దాదాపు 22 వేల మంది అభ్యర్థులు ఈ రిక్రూట్మెంట్ కు దరఖాస్తు చేసుకున్నారని, ఆన్ లైన్ స్క్రీనింగ్ తర్వాత వీరిలో సుమారుగా 15 వేల మంది కాకినాడలో నిర్వహించే ఆర్మీ ర్యాలీకి హాజరుకానున్నట్లు ఆయన తెలిపారు. ఈ ర్యాలీ నిర్వహణలో 145 మంది ఆర్మీ అధికారులు సిబ్బంది పాల్గొంటారని ఆర్మీ ర్యాలీకి అవసరమని ఏర్పాట్లు జిల్లా యంత్రాంగం వివిధ శాఖలు స్వచ్ఛంద సంస్థల సహకారంతో ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు. ఆర్మీ ర్యాలీలో పాల్గొనే అభ్యర్థులు ఇబ్బందులు పడకుండా అవసరమైన తాగునీరు, మరుగుదొడ్లు, షామ్యానాలు, పారిశుధ్యం వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి పెట్టి పటిష్ట ఏర్పాట్లు చేస్తున్నామని జిల్లా కలెక్టర్ వివరించారు.

కాకినాడలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీలు..

ఆగస్టు ఒకటి నుంచి 12వ తేదీ వరకు కాకినాడలో జరిగే జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ పోటీల నిర్వహణలో జిల్లా అధికార యంత్రాంగానికి తగిన తోడ్పాటును అందించేందకు స్వచ్ఛంద సంస్థలు, పారిశ్రామికవేత్తలు, దాతలు ముందుకు రావాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ కోరారు. జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్ షిప్ పోటీలు కాకినాడ స్పోర్ట్స్ అథారిటీ మైదానంలోని ఆస్ట్రోటర్ఫ్ హాకీ ఫీల్డ్ లో జరగనున్నదన్నారు. ఇటీవల కాకినాడ జిల్లాలో స్పోర్ట్స్ అథారిటీ మైదానంలో ఆస్ట్రోటర్ఫ్ పై విజయవంతంగా నిర్వహించిన జాతీయ సివిల్ సర్వీసెస్ హాకీ ఛాంపియన్షిప్ పోటీలతో కాకినాడ హాకీ క్రీడకు ముఖ్య కేంద్రంగా మారిందన్నారు. అదే తరహాలో జాతీయ జూనియర్ మహిళల హాకీ ఛాంపియన్షిప్ నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలలో దేశవ్యాప్తంగా 29 రాష్ట్రాల నుంచి సుమారుగా 500 మంది క్రీడాకారులు, 200 మంది సహాయక సిబ్బంది హాజరుకానున్నారని జిల్లా కలెక్టర్ వివరించారు. ఈ పోటీల నిర్వాణకు అవసరమైన ఏర్పాట్లను రెవిన్యూ, క్రీడాభివృద్ధి, వైద్య ఆరోగ్యం, మున్సిపల్ కార్పొరేషన్, ఆర్ అండ్ బి ఇతర శాఖల అధికారులు తగిన ఏర్పాట్లు చేయడం జరుగుతుందన్నారు. ఆర్మీ ర్యాలీ, హాకీ టోర్నమెంట్ లను జిల్లాలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేందుకు, అభ్యర్థులు ,క్రీడాకారులకు అల్పాహారం భోజన సదుపాయం కల్పించేందుకు ధన, వస్తు, ఆహార రూపాల్లో సహాయం అందించేందుకు జిల్లాలోని స్వచ్ఛంద సంస్థలు, వ్యాపార, వాణిజ్య పారిశ్రామిక వేత్తలను స్వాగతిస్తున్నామని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ తెలిపారు.

# బాపట్ల అభివృద్ధి ప్రదాత కోనా ప్రభాకరరావు విగ్రహం ఏర్పాటును రాజకీయం చేయవద్దు



రాయల్ జర్నలిజం (బాపట్ల) జూలై 09 : రాష్ట్ర స్థాయిలో బాపట్ల కు గుర్తింపు పొందే విధంగా విద్యా వ్యవస్థగా ఏర్పాటు చేయడంతో పాటు పట్టణ ప్రజలకు ప్రతిరోజు తాగునీరు అందించాలనే లక్ష్యంతో 40 సంవత్సరాల క్రితమే తన తండ్రి మాజీ గవర్నర్ కోన ప్రభాకర్ రావు మంచినీటి చెరువును ఏర్పాటు చేశారని బాపట్ల మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బుధవారం నాడు తన తండ్రి కోన ప్రభాకర్ రావు జయంతిని పురస్కరించుకొని వైసీపీ పార్టీ కార్యాలయం నుండి ర్యాలీగా పాత బస్టాండ్ వద్ద ఉన్న పూర్వపు విగ్రహం ఉన్న ప్రదేశంలో జయంతి వేడుకలు నిర్వహిస్తున్నామని బాపట్ల నియోజకవర్గ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. బాపట్ల ను అన్ని విధాల అభివృద్ధి చేయాలనే ఆలోచన విధానంతో బాపట్లను ఎడ్యుకేషన్ –హబ్ గా ఏర్పాటుచేసిన ఘనత ప్రభాకర్ రావుకు దక్కింది అన్నారు. అటువంటి వ్యక్తి విగ్రహాన్ని గత ప్రభుత్వ హయాంలో జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా తొలగించారని అప్పటి పురపాలక సంఘం ఆధ్వర్యంలో తొలగించిన విగ్రహాలన్నీ ఏర్పాటు చేస్తామని తీర్మానం చేశారన్నారు. ఆ తీర్మానాన్ని వెంటనే అమలు చేసి కోనా ప్రభాకర్ రావు విగ్రహాన్ని పురపాలక సంఘ అధికారులు తక్షణమే ఏర్పాటు చేయాలని కోరారు. బాపట్ల అభివృద్ధి ప్రదాతగా నిలిచిన కోన ప్రభాకర్ రావు విగ్రహాన్ని ఏర్పాటు చేసే విషయంలో ప్రస్తుతం రాజకీయ కోణంలో చూస్తున్నారని కోన రఘుపతి తండ్రిగా చూడకుండా బాపట్ల కు ఎన్నో సేవలు అందించిన ప్రజా సేవకుడిగా శాసనసభ్యుడిగా, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఆర్థిక శాఖ మంత్రిగా మూడు రాష్ట్రాలకు గవర్నర్ గా బాధ్యతలు నిర్వహించిన వ్యక్తిగా చూసి విగ్రహాన్ని ఏర్పాటు చేయడంతో పాటు గుర్రం జాషువా, వైయస్ రాజశేఖర్ రెడ్డి నందమూరి తారక రామారావు, పొట్టి శ్రీరాములు విగ్రహాలను ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. విగ్రహ ఏర్పాటుపై ప్రస్తుత ప్రభుత్వ పెద్దలు అధికారులు నిర్లక్ష్యం వహిస్తే కోర్టుకైనా వెళ్తానికి వెనకాడనని, రహదారులలో డివైడర్లలో విగ్రహాలు ఏర్పాటు చేసుకోవడానికి ఎటువంటి అడ్డంకులు లేవని సుప్రీంకోర్ట ఉత్తర్వులు కూడా జిల్లా కలెక్టర్ కు ఇచ్చినట్లు చెప్పారు. విగ్రహ ఏర్పాటు విషయంలో ప్రస్తుత నాయకులు ప్రజా అగ్రహానికి గురవుతారని ప్రజలు కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తక్షణమే విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణాధ్యక్షుడు కాగిత సుధీర్, మండల అధ్యక్షుడు కొండల రెడ్డి, జోగి రాజా తదితరు నాయకులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణకు డ్రోన్లతో నిఘా కీలకం: జిల్లా ఎస్పీ తుషార్ డూడి

- అత్యాధునిక పరిజ్ఞానం 6 డ్రోన్లను జిల్లా పోలీస్ శాఖకు బహూకరించిన దాతలు
- దాతలను అభినందించి ఘనంగా సన్మానించిన జిల్లా ఎస్పీ




రాయల్ జర్నలిజం (బాపట్ల) జూలై 09 : అసాంఘిక కార్యకలాపాల కట్టడి, నేరాల నియంత్రణలో డ్రోన్ల ద్వారా నిఘా కీలకమని జిల్లా ఎస్పీ తుషార్ డూడి తెలిపారు. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన 6 డ్రోన్లను దాతలు బుధవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ఎస్పీ చేతుల మీదుగా సంబంధిత పోలీస్ అధికారులకు అందజేశారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వినూత్న ఆలోచనలతో ప్రేరణ పొందిన దాతలు, జిల్లాలో శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ, నిఘా, విపత్తుల నిర్వహణ కోసం సామాజిక బాధ్యతతో, సేవా దృక్పథంతో అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం కలిగిన డిజెఐ మినీ 3 డ్రోన్లను జిల్లా పోలీస్ శాఖకు బహూకరించారు. పోలీస్ శాఖ తరఫున దాతలను జిల్లా ఎస్పీ ఘనంగా సన్మానించి, ప్రశంసా పత్రాలు అందజేసి కృతజ్ఞతలు తెలిపారు. నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌కు రాఘవేంద్ర ఇన్ఫ్రాస్ట్రక్చర్స్ తరఫున కావలి నియోజకవర్గ ఎమ్మెల్యే దగ్గుబాటి వెంకటకృష్ణారెడ్డి ఒక డ్రోన్, నిజాంపట్నంలోని ఏ.బి.ఏ.డి ఓవర్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ మరియు బ్లూ పెర్ల్ మెరైన్ కంపెనీలు సంయుక్తంగా మరో డ్రోన్, మొత్తంగా రెండు డ్రోన్లను బహూకరించారు. రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌కు రేపల్లెలోని డి.పి.ఎస్ ఫుడ్స్ వారు ఒక డ్రోన్, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు కొల్లూరు మండలం జువ్వలపాలం చెందిన వేములపల్లి రవికిరణ్ ఒక డ్రోన్, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌కు చెరుకుపల్లి మండలంలోని ఎన్ఎస్ఎల్ టెక్స్టైల్స్ వారు ఒక డ్రోన్, వేమూరు పోలీస్ స్టేషన్‌కు హైదరాబాద్‌కు చెందిన యోషిత హౌసింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ప్రైవేట్ లిమిటెడ్ వారు ఒక డ్రోన్ బహూకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించుకొని స్మార్ట్ పోలీసింగ్ వైపు అడుగులు వేస్తున్న జిల్లా పోలీస్ శాఖను మరింత పటిష్టం చేసేందుకు ఈ డ్రోన్లు మద్దతుగా నిలుస్తాయని తెలిపారు. నేరాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల కట్టడి, ట్రాఫిక్ సమస్యల నియంత్రణకు డ్రోన్లు ఎంతగానో ఉపయుక్త మవుతునా న్నయన్నారు. వివిఐపీ బందోబస్తు, బహిరంగ సభలు, తిరునాళ్లు, ఊరేగింపుల వంటి కార్యక్రమాల్లో జన సమూహాన్ని పర్యవేక్షించేం దుకు, అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా డ్రోన్ల వినియోగించడం జరుగుతో ందన్నారు. అలాగే మారు మూల ప్రాంతాల్లోని పేకాట స్థావరాలు, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తూ న్యూసెన్స్ చేసే వారిపై నిఘా ఉంచడంలో డ్రోన్ల వాడకం కీలకమన్నారు. పోలీసులు భౌతికంగా వెళ్లలేని ప్రాంతాల్లో పరిస్థితుల్ని అంచనా వేయడానికీ డ్రోన్లు ఎంతో ఉపయుక్తంగా ఉన్నాయన్నారు. దాతలు కొత్తగా అందజేసిన 6 డ్రోన్లను రేపల్లె పట్టణ పోలీస్ స్టేషన్‌కు %-% 1, భట్టిప్రోలు పోలీస్ స్టేషన్‌కు–1, చెరుకుపల్లి పోలీస్ స్టేషన్‌కు–1, వేమూరు పోలీస్ స్టేషన్‌కు–1, నిజాంపట్నం పోలీస్ స్టేషన్‌కు– 2 చొప్పున అందజేశామని తెలిపారు. డ్రోన్లను సమర్థవంతంగా వినియోగించుకుని నేర నియంత్రణలో పటిష్టంగా వ్యవహరించాలని సంబంధిత పోలీస్ అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రేపల్లె డీఎస్పీ ఏ. శ్రీనివాసరావు, రేపల్లె టౌన్ ఇన్‌స్పెక్టర్ మల్లికార్జున రావు, రేపల్లె రూరల్ సీఐ సురేష్ బాబు, వేమూరు సీఐ ఆంజనేయులు, నిజాంపట్నం, భట్టిప్రోలు, వేమూరు, చెరుకుపల్లి ఎస్ఐలు మరియు దాతలు పాల్గొన్నారు.




# సంగుపాలెం లో శాసన సభ్యుని ఆధ్వర్యం లో "సుపరిపాలనలో తొలి అడుగు"



రాయల్ జర్నలిజం (పిట్టలవానిపాలెం) జూలై 09 : కూటమి ప్రభుత్వం ఏడాది పాలన పూర్తి చేసుకున్న నేపథ్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన "సుపరిపాలనలో తొలి అడుగు" కార్యక్రమంలో బాపట్ల నియోజకవర్గం పిట్టలవానిపాలెం మండలం సంగుపాలెం గ్రామంలో





బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు పాల్గొని ఇంటింటికీ వెళ్లి గత ఏడాది కాలంలో నియోజకవర్గంలో చేపట్టిన అభివృద్ధి, పెట్టుబడులు, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ, సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని తెలుసుకుని, ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ, కరపత్రాలను ప్రజలకు అందించారు. ప్రతి కుటుంబాన్ని కలిసి వారి సమస్యలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి తక్షణమే చర్యలు తీసుకోవాలని నాయకులకు, అధికారులకు సూచించారు. అభివృద్ధిని ప్రతి ఇంటికి చేరవేయాలనే సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తున్నామని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో బాపట్ల మార్క్ యార్డ్ చైర్మన్ కావూరి శ్రీనివాసరెడ్డి, పిట్టలవానిపాలెం మండల అధ్యక్షుడు అఫ్జల్, గ్రామ పార్టీ అధ్యక్షుడు కగియాల వర ప్రసాదరావు, క్లస్టర్ ఇన్ ఛార్జ్ వెంకటపతిరాజు, సీనియర్ నాయకులు లోకయ్య, గ్లోరి యానెట్, మరియు క్లస్టర్, యూనిట్, బూత్ ఇన్ ఛార్జ్, తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వేమూరు నియోజకవర్గం లో "సుపరిపాలన లో తొలి అడుగు"



రాయల్ జర్నలిజం (వేమూరు) జూలై 09 : తెలుగుదేశం ప్రభుత్వం అధికారం లోకి వచ్చి సంవత్సర కాలం పూర్తైన సందర్బంగా నియోజకవర్గంలోని అమృతలూరు మండలం తురిమెళ్ళ గ్రామం, చుండూరు మండలం ఆలపాడు గ్రామంలో సుపరిపాలన లో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ శాసన సభ్యులు నక్కా ఆనందబాబు, పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణప్రసాద్ లు పాల్గొన్నారు. నియోజకవర్గం అమృతలూరు మండలం తురిమెళ్ళ గ్రామం, చుండూరు మండలం ఆలపాడు గ్రామం లో ఇంటి ఇంటికి వెళ్లి ఏడాది కాలంలో ప్రభుత్వం గ్రామంలో చేసిన అభివృద్ధిని ప్రజలకు వివరించి పాంప్లెట్ ను అందజేశారు. అదే విధంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను నోట్ చేసుకొని ఆ సమస్యలను త్వరితగతిన పూర్తి చేసేందుకు కృషి చేస్తానని తెలియజేశారు. ఆలపాడు గ్రామంలో నూతనముగా 20 లక్షల వ్యయంతో నిర్మించిన %జజ% రోడ్లును ప్రారంభం చేశారు. యడ్లపల్లి నుంచి చినపరిమి గ్రామంలో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన నిధులతో 5.13 కోట్ల వ్యయంతో నిర్మించిన రోడ్ల ను వారు ప్రారంభంచేశారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికార0 లోకి వచ్చి ఏడాది కాలం పూర్తి చేసుకున్న సందర్భంగా పార్టీ తపెట్టిన సుపరిపాలనలో తొలిఅడుగు కార్యక్రమాన్ని గ్రామ గ్రామాన ఇంటింటికి తీసుకువెళ్లాల్సిన బాధ్యత పార్టీ కార్యకర్తలు నాయకులు పై ఉందని. ప్రతిరోజు 25 నుంచి 30 గృహాలను సందర్శించి ఈ సంవత్సర కాలంలో కూటమి ప్రభుత్వం చేసిన పనులను అలాగేమీ గ్రామంలో జరిగిన అభివృద్ధి పనులను వారికి తెలియజేసి, ఇంకా వారి సమస్యలు ఏమైనా ఉంటే వాటిని నోట్ చేసుకొని మా దృష్టికి తీసుకురావాలని, మీరు డోర్ టు డోర్ క్యాంపెయిన్ చేసినప్పుడు వెంటనే అక్కడే మై టిడిపి యాప్ లో కార్యక్రమాన్ని అప్డేట్ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అమృతలూరు, చుండూరు మండలం తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రాయల్ జర్నలిజం
ROYAL JOURNLISAM

# జిల్లాలో రీసర్వే పనులు వేగవంతం చేయాలి



**ఏలూరు,:** జిల్లాలో రీసర్వే పనులను వేగవంతం చేయాలన్నారు జిల్లా జాయింట్ కలెక్టర్ పి . ధాత్రిరెడ్డి. ఆమేరకు ఆమె అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్లోని గౌతమీ సమావేశపు హాలులో బుధవారం రీ సర్వే, కౌలురైతులకు సిసిఆర్సీ కార్డులు జారీ, పేదలకు ఇళ్ల స్థలాలు, పిజిఆర్ఎస్ అర్జీల పరిష్కారం, తదితర రెవిన్యూ అంశాల లక్ష్యాల సాధనపై డివిజన్, మండల స్థాయి రెవిన్యూ అధికారులతో జేసీ సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ, జిల్లాలో రీసర్వే పైలట్ ప్రాజెక్ట్ గా చేపట్టిన గ్రామాలలో, రెండవ దశలో రీసర్వే చేపట్టిన గ్రామాలాలో భూముల రీసర్వే పనులను నిర్దేశించిన సమయంలోగా పూర్తి చేయాలన్నారు. గ్రామ, మండల, రాష్ట్ర సరిహద్దుల సర్వే పనులను ప్రత్యేక శ్రద్ధతో పూర్తిచేయాలన్నారు. 22 ఏ కింద అందిన దరఖాస్తులను నిబంధనల మేరకు ఉన్న దరఖాస్తులను పరిష్కరించాలని, నిబంధనల మేరకు లేని దరఖాస్తులను అందుకుగల కారణాలను ధరఖాస్తుదారునికి తెలియజేస్తూ తిప్పి పంపాలన్నారు. అర్హులైన ప్రతీ కౌలురైతుకు సిసిఆర్ సి కార్డులు అందించేందుకు చర్యలు తీసుకోవాలని, భూ యాజమాన్య హక్కులకు ఎటువంటి భంగం కలగదని భూ యజమానులకు తెలియజేయాలన్నారు. రెవిన్యూ, వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేసి అర్హులైన ఏ ఒక్క కౌలురైతుకు అన్యాయం జరగకుండా సిసిఆర్ సి కార్డులు జారీ చేయాలన్నారు. ఎరువుల వినియోగంలో ఎటువంటి దుర్వినియోగం జరగకుండా రెవిన్యూ, వ్యవసాయ శాఖాధికారులు ఎరువుల డిపో లను ఉమ్మడి తనిఖీలు నిర్వహించాలని, రికార్డుల ప్రకారం ఎరువుల నిల్వలను పరిశీలించాలని, ఎరువుల అక్రమ తరలింపుపై నిఘా ఉంచాలని, ముఖ్యంగా రాష్ట్ర సరిహద్దు ప్రాంతాలలో ప్రత్యేక నిఘా పెట్టాలన్నారు. జి.ఓ 30 నెంబర్ ను ననుసరించి ఇళ్ల స్థలాల కోసం అందిన దరఖాస్తులను నిర్దేశించిన సమయంలోగా పరిష్కరించాలన్నారు. ఈ సందర్భంగా గత నెలలో రెవిన్యూ అంశాలలో లక్ష్యాలను సాధించి జిల్లాలో ప్రధమ స్థానంలో నిలిచిన జంగారెడ్డిగూడెం తహసీల్దార్ స్లీవ్ జోజి ని జాయింట్ కలెక్టర్ పి .ధాత్రిరెడ్డి, డిఆర్ఓ విశ్వేశ్వరరావులు దుశ్శాలువాతో ఘనంగా సత్కరించారు. డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, నూజివీడు సబ్ కలెక్టర్ బి. స్మరణ్ రాజ్, ఆర్డీఓలు అచ్యుత్ అంబరీష్, రమణ, ఎస్డిసి భాస్కర్, వ్యవసాయశాఖాధికారి హబీబ్ భాషా, సర్వే శాఖ ఏడి అన్సారీ, కలెక్టరేట్ పరిపాలనాధికారి నాంచారయ్య, వివిధ విభాగాల సూపెరింటెండెంట్లు చల్లన్న దొర , విజయ్ కుమార్ రాజు, జిల్లాలోని అన్ని మండలాల తహసీల్దార్లు, రీసర్వే డిప్యూటీ తహసీల్దార్లు, ప్రభృతులు పాల్గొన్నారు.

# గవర్నమెంట్, ప్రైవేట్ స్కూల్స్ పై ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన బాలల హక్కుల కమీషన్...



రాయల్ జర్నలిజం (బాపట్ల) జూలై 09 : ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ మెంబర్ బత్తుల పద్మావతి బాపట్ల జిల్లా నందు గల గవర్నమెంట్ హై స్కూల్స్ మరియు ప్రైవేట్ స్కూల్స్ ను ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ముందుగా బాపట్ల మున్సిపల్ హై స్కూల్ ను సందర్శించి ముందుగా విద్యార్థులతో ముఖాముఖితో సంభాషించి వారి యొక్క సమస్యలను అడిగి తెలుసుకుని లిఖితపూర్వకంగా వ్రాయించినారు అనంతరం స్టాక్ రిజిస్టర్స్ ను మరియు విద్యార్థులు అటెండెన్స్ ను మరియు ఉపాధ్యాయుల అటెండెన్స్ వెరిఫికేషన్ చేసి డ్రాప్ అవుట్ చిల్డ్రన్స్ పై ప్రత్యేకమైన శ్రద్ధ వహించాలని ప్రత్యేక బాలబాలికలు తప్పనిసరిగా స్కూల్ జీవితాన్ని అనుభవించాలని దానికి సిబ్బంది కృషి చెయ్యాలని ప్రిన్సిపాల్ కి ఆదేశాలు జారీ చేశారు అలాగే మధ్యాహ్న భోజన పథకమును పరిశీలించి మెనూ రిజిస్టర్ ప్రకారం ఆహార పదార్థములను తనిఖీ నిర్వహించారు అలాగే స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహించిన వారి హక్కులకు భంగం కల్గిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల కమిషన్ తగు చర్యలు తీసుకుంటుందని బాలల హక్కులకు భంగం కలిగిన యెడల ఉపేక్షించేది లేదని హెచ్చరించారు. అనంతరం కర్లపాలెం మండలం ఘనపరవరం జడ్పీ హైస్కూల్ లను అకస్మకంగా తనిఖీ నిర్వహించడం జరిగినది దీనిలో భాగంగా స్కూల్ ప్రాంగణంలో విద్యార్థుల చేత పనులు చేయించడం గుర్తించి హెచ్ఎం పై ఆగ్రహం వ్యక్తం చేశారు అనంతరం విద్యార్థులతో ముఖాముఖిగా సంభాషించి వారి నుండి ఉపాధ్యాయులు ఏ విధంగా లెసన్స్ పాటలు చెపుతున్నారు ప్రశ్నల ద్వారా అడిగి తెలుసుకున్నారు అనంతరం స్టాక్ రిజిస్టర్ మరియు వంటగదిలను తనిఖీ చేశారు అనంతరం మధ్యాహ్నం భోజనం పరిశీలించి వాటిని రుచి చూసి విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చినటువంటి మెనూ ప్రకారం రుచికరమైన ఆహార పదార్థాలు వండి పెట్టించాలని లేనియెడల బాలల హక్కులకు ఎటువంటి భంగం కలిగిన వారి పట్ల నిర్లక్ష్యం వహించిన చర్యలు తప్పవని రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ మెంబర్ ఆదేశించి ఉన్నారు అనంతరం గణపవరం నందుగల ఏలిమెంటరీ స్కూల్ ను రిజిస్టర్స్ మరియు స్టాక్ రిజిస్టర్స్ అకస్మిక తనిఖీ నిర్వహించారు అనంతరం కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం నందు గల కర్లపాలెం హై స్కూల్ ను అకస్మికతనికి నిర్వహించగా విద్యార్థులతో ముఖాముఖిగా మాట్లాడి వారి యొక్క సమస్యల గురించి తెలుసుకొని యాజమాన్యం విద్యార్థులకు తగు అనుకూల వాతావరణాన్ని అనుకూలమైన టువంటి పరిసరాలను అనుకూలమైనటువంటి తరగతి గదులను ప్రొవైడ్ చేయవలసిందిగా స్కూల్ యాజమాన్యానికి ఆదేశాలు జారీ చేశారు అలాగే బాయ్స్ కు గర్ల్స్ తగినన్ని బాత్రూమ్స్ ఏర్పాటు చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు అలాగే స్కూల్ ఫీజు పర్టికులర్సును స్కూల్ కంప్లైంట్ బాక్స్ ను ఏర్పాటు చెయ్యాలని ప్రతి తరగతి గది నందు 1098 టోల్ ఫ్రీ నెంబర్ను డిస్ప్లే చేయవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు బాల బాలికల కు వారి హక్కులకు భంగం కల్గిచిన్న బాలల హక్కుల పరిరక్షణ కమ్మిషన్ చర్యలు తీసుకుంటుందని తెలియజేశారుఅనంతరం బాపట్ల నందు గల బాలికల గురుకుల పాఠశాల ను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు ముందుగా సాయంత్రం స్నాక్స్ ను పరిశీలించారు స్టాక్ రిజిస్టర్ ను పరిశీలించారు తరువాత విద్యార్థులతో ముఖముఖిగా మాట్లాడి యున్నారు విద్యార్థులు ఉన్నతమైన భావాలతో ఉండాలని అందరికి 1098 తెలిసి ఉండాలని సెల్ఫ్ ప్రొటెక్షన్ స్కిల్ కల్గి ఉండాలని తెలియజేశారు, వ్యక్తి గత పరిశుభ్రత చాలా ముఖ్యం అలాగే బాలల హక్కులు పూర్తిగా పొందుకోవాలని తెలియజేశారు, బాల బాలికలు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కోరుకుంటూ కార్యక్రమాన్ని ముగించారు ఈకార్యక్రమం నందు జిసిడిఓ చారులత, డీసీపీవో. పురుషోత్తమ రావు కర్లపాలెం ఎం.ఈ.ఓ మరియు సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక వర్గ రాజ్యాధికారం కోసం కార్మిక వర్గం పోరాడాలి




భీమవరం.జులై 9: దోపిడీ పాలకులకు ఓట్లు వేసినంత కాలం కార్మికుల బ్రతుకుల్లో వెలుగు రాదని కార్మిక వర్గ రాజ్యాధికారం కోసం కార్మిక వర్గం పోరాడాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి బలరాం కార్మిక వర్గానికి పిలుపునిచ్చారు కేంద్రంలో మోడీ ప్రభుత్వం తెచ్చిన నాలుగు లేబర్ కోడ్లు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా 11 జాతీయ కార్మిక సంఘాలు సమ్మెకు పిలిపిచ్చాయి బుధవారం నాడు సిఐటియు ఆధ్వర్యంలో స్థానిక సీఐటీయూ ఆఫీస్ వద్ద సిఐటియు పట్టణ కార్యదర్శి బి వాసుదేవరరావు అధ్యక్షతన బహిరంగ సభ జరిగింది ఈ బహిరంగ సభలో పాల్గొన్న బలరాం మాట్లాడారు మోడీ ప్రభుత్వం 11 ఏళ్లలో ఒక్క పరిశ్రమ స్థాపించలేదని ఉన్న పరిశ్రమలు మూత వేసి నిరుద్యోగం పెంచిందన్నారు కార్పొరేట్లకు 16 లక్షల కోట్ల రూపాయలు బ్యాంకు రుణాలు మాఫీ చేసి పేద మధ్యతరగతి వర్గాలపై జిఎస్టి పేరుతో లక్షల కోట్ల రూపాయలు పన్నులు భారం పెంచారని అన్నారు చివరకు నిత్యవసర వస్తువులు పైన కూడా జిఎస్టి పన్నులు వేసి పేదల పొట్ట కొట్టారని విమర్శించారు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలు కార్పొరేట్ల కోసం నాలుగు లేబర్ కోడ్లుగా మార్చడం అన్యాయం అన్నారు వెంటనే లేబర్ కోట్లు రద్దు చేయాలని డిమాండ్ చేశారు పిడిఎఫ్ ఎమ్మెల్సీ బీవ్ గోపి మూర్తి మాట్లాడుతూ కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికులకు తీవ్ర అన్యాయం చేస్తూ చట్టాలు మారుస్తుంటే రాష్ట్రంలో కూటమి పార్టీలు ప్రతిపక్ష వైసిపి మోడీకి మద్దతు పలకడం దారుణం అన్నారు పోరాడి సాధించిన ఎనిమిది గంటలు పని లేకుండా చేయాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు చేస్తున్న ప్రయత్నాలు పోరాటాల ద్వారా తిప్పుకొట్టాలన్నారు అసంఘటితరంగా కార్మికులకు కనీస వేతనాలు పి ఎఫ్ ఎస్ అమలు కావడం లేదని తెలిపారు ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ చట్టాలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు ప్రభుత్వ స్కీముల్లో పనిచేస్తున్న అంగన్వాడి ఆశ మిడ్ డే మీల్ మున్సిపల్ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు పెరుగుతున్న ధరలు చాలీసాలను జీతాలతో ఎలా బ్రతకాలని ప్రశ్నించారు కార్మిక వర్గం కార్మిక చట్టాల అమలు కొరకు మరో స్వతంత్ర పోరాటం చేయాలని కార్మికులకు పిలుపునిచ్చారు కార్మికులు చేసే పోరాటాలకి చట్టసభల్లో ప్రశ్నిస్తానని పోరాటాలకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు ఈ సభలో యూనియన్ బ్యాంక్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు కే భువనేశ్వర్ ఎల్ఐసి ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు జి గురు ప్రసాద్ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ నాయకులు సిహెచ్ మహాలక్ష్మి మెడికల్ రిప్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు ఎస్ శ్రీనివాస్ ఆటో వర్కర్స్ యూనియన్ నాయకులు ఇంటి సత్యనారాయణ ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు ఏ రమాదేవి బి రాజేశ్వరి మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సివిల్ సప్లై వర్కర్స్ యూనియన్ రాష్ట్ర నాయకులు సామంతులు ఉదయభాస్కర్ నీలాపురాజు బీ వరలక్ష్మి టి యు సి సి నాయకులు డి ఎస్ రాజు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి సత్యనారాయణ సిఐటియు భీమవరం రూరల్ మండల కార్యదర్శి ఇంజెడి శ్రీనివాసు పట్టణ పౌరులు సంక్షేమ సంఘం జిల్లా నాయకులు ఎం వైకుంఠం రైతు సంఘం నాయకులు సెలబోయిన వెంకటేశ్వరరావు బొక్క సత్యనారాయణ రైస్ మిల్ వర్కర్స్ యూనియన్ నాయకులు కలిపిన సత్యనారాయణ బజార్ జట్టు యూనియన్ వెంకటేశ్వర సిఐటి నాయకులు కే కృష్ణ కే కోదండ తదితరులు పాల్గొన్నారు బి వాసుదేవరావు సిఐటియు పట్టణ కార్యదర్శి







# అక్షరాస్యత పెంచడమే లక్ష్యంగా అక్షరాంధ్ర..

## ఈ ఏడాది ఆసక్తిగల వయోజనులైన 97,200 మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా తీర్చాలి: జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు (జులై 9):** వయోజనుల్లో అక్షరాస్యతను పెంచడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఉల్లాస్-అక్షరాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయడంలో అందరూ భాగస్వాములు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి విజ్ఞప్తి చేశారు. బుధవారం స్థానిక కలెక్టర్ బంగ్లాలో వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో 2025-26 సంవత్సరానికి ఉల్లాస్ - అక్షరాంధ్ర జిల్లాస్థాయిఅధికారులతో కన్వర్జేన్స్ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో 100 గంటల శిక్షణతో ఈఏడాది 97,200 నిరక్షరాస్యులను అక్షరాశ్యులుగా తీర్చిదిద్దే ఉల్లాస్అక్షరాంధ్ర కార్యక్రమాన్ని సంబంధిత అధికారులు సమన్వయంతో జిల్లాను ప్రధమ స్థానంలో ఉంచాలన్నారు. గత ఏడాది నిర్వహించిన ఉల్లాస్ కార్యక్రమం అమల్లో ఏలూరు జిల్లా రాష్ట్రంలో ద్వితీయ స్థానంలో ఉందన్నారు. రాష్ట్రం వ్యాప్తంగా 2023 వ సంవత్సరంలో నిర్వహించిన క్యాస్ట్ సర్వే ద్వారా జిల్లాలో 15-59 సంవత్సరాలు మధ్య వయస్సు కలిగిన 3,16,441 మంది నిరక్షరాస్యులను గ్రామ , వార్డు సచివాలయాల శాఖల ద్వారా గుర్తించడం జరిగిందన్నారు. వారి నుండి ఏలూరు జిల్లాలో మొదటి విడతగా 2025-26 సంవత్సరం లో ఆసక్తిగల 97,200 మంది వయోజనులైన నిరక్షరాస్యులను ఎంపిక చేసి వారందరిని అక్షరాస్యులుగా చేయడానికి సంబంధిత శాఖల ద్వారా యాక్షన్ ప్లాన్ రూపొందించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించినట్లు తదుపరి మూడు సంవత్సరాల్లో మొత్తం 3,16,441 మంది నిరక్షరాస్యులైన వయోజనులను అక్షరాస్యులుగా చేసి ఏలూరు జిల్లాని అక్షరాస్యతలో మొదటి స్థానంలోకి తీసుకుని రావాలని సూచించారు.ప్రస్తుతం చేపట్టిన రెండో దఫా అక్షరాంధ్ర అక్షరాస్యత కార్యక్రమం ఈనెల 20వ తారీకు వరకు మండలాలలో వాలంటరీ టీచర్స్ ని గుర్తించి, వారికి మ్యాచింగ్ బ్యాచింగ్ ద్వారా పదిమందికి ఒక వాలంటరీ టీచర్ ని ఏర్పాటు చేయాలన్నారు. అనంతరం ఈనెల 21వ తారీకు నుండి 25వ తారీకు వరకు ఒకరోజు జిల్లాస్థాయి శిక్షణ కార్యక్రమం నిర్వహించాలన్నారు. ఈనెల 26వ నుండి ఆగస్టు 6వ తేదీ వరకు మండల స్థాయిలో వాలంటరీ టీచర్స్ కి, రిసోర్స్ పర్సన్స్ కి శిక్షణ కార్యక్రమాలు ఎంపీడీవో ఆధ్వర్యంలో నిర్వహించాలన్నారు. ఆగస్టు 7వ తేదీ నుండి వచ్చే ఫిబ్రవరి వరకు 100 గంటల తరగతులు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. ఈ శిక్షణ తరగతులలో వయోజనులైన నిరక్షరాస్యులకు ఫైనాన్షియల్ లిటరసీ, డిజిటల్ లిటరసీ, ఫంక్షనల్ లిటరసీ లలో శిక్షణ అందించాలన్నారు. అనంతరం మార్చి నెలలో వారికి పరీక్ష నిర్వహించాలన్నారు. ఏలూరు జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కెవివి సత్యనారాయణ మాట్లాడుతూ గత సంవత్సరం 2024 -25 సంవత్సరంలో ఉల్లాస్ అక్షరాస్యత కార్యక్రమం ద్వారా 27 మండలాల్లో నిరక్షరాస్యులైన డ్వాక్రా గ్రూపు మహిళలను 7,321 మందిని గుర్తించి 7,286 మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దడం జరిగిందన్నారు. సమావేశంలో జిల్లా వయోజన విద్య నోడల్ అధికారి కె వి వి సత్యనారాయణ, జెడ్పి సిఇఓ శ్రీహరి, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, డిఇఓ ఎం. వెంకటలక్ష్మమ్మ, ఐసిడిఎస్ ఈఈ మల్లిక, వయోజన విద్య అసిస్టెంట్ ప్రాజెక్టర్ అధికారి విజయకుమార్, జిల్లా పంచాయితీ,మెప్మా అధికారులు పాల్గొన్నారు..

# దొమ్మేరు సొసైటీ అధ్యక్షునిగా రామకృష్ణ



**కొవ్వూరు జూలై 9):**

కొవ్వూరు మండలం దొమ్మేరు ప్రాథమిక వ్యవసాయ సంఘ అధ్యక్షునిగా గారపటి వెంకటకృష్ణ నియమితులయ్యారు. సభ్యులుగా దొమ్మేరు కు చెందిన సిద్ధగాని సావిత్రమ్మ, పెనకల మెట్టుకు చెందిన తోట ముద్దుల బాబు నియమితులయ్యారు

# గుజరాత్‌లో కూలిన భారీ వంతెన.. నదిలో పడిపోయిన పలు వాహనాలు, ముగ్గురు మృతి!



న్యూఢిల్లీ : గుజరాత్‌లోని ఘోర ప్రమాదం జరిగింది. బుధవారం ఉదయం ఆనంద్ జిల్లాలోని ఓ భారీ వంతెన కూలిపోయి ముగ్గురు వ్యక్తులు మరణించగా పలువురు నది నీటిలో గల్లంతయ్యారు. వివరాల్లోకి వెళితే.. గుజరాల్‌లోని ఆనంద్ జిల్లాలో ఉన్న మహిసాగర్ నదిపై 40 సంవత్సరాల క్రితం ఈ వంతెనను నిర్మించారు. ఈ వంతెనకు ఆత్మహత్యల నిలయం అనే మరో పేరు కూడా ఉంది. ఎందుకంటే ఈ వంతెనపై నుంచి దూకి ఇప్పటి వరకు చాలా మంది ఆత్మహత్య చేసుకోవడంతో స్థానికంగా ఉన్న వారు దీన్ని అలా పిలుస్తున్నారని కొన్ని నివేదికలు వెల్లడించాయి. అయితే ఈ వంతెన నిర్మించి చాలా ఏళ్లు కావడంతో దీనికి మరమ్మత్తులు చేయాల్సిన అవసరం ఉందని అధికారులు గుర్తించారు. ఈ మేరకు ఈ వంతెన పక్కనే కొత్త వంతెన నిర్మించడానికి ప్రణాళికలు రూపొందించారు. కొత్త వంతెన నిర్మాణానికి ఆమోదం కూడా లభించింది. కానీ ఇంకా పనులు ప్రారంభం కాలేదు.అయితే కొత్త వంతెన నిర్మాణానికి ప్రతిపాదన ఉన్నా.. పాత వంతెనపై రాకపోకలను అధికారులు నిలిపివేయలేదు. ఇప్పటికే మరమ్మత్తులు అవసరమైన వంతెన ఇటీవల కురిసిన వర్షాలకు మరింత శిథిలావస్థకు చేరుకుంది.ఈ క్రమంలోనే బుధవారం వాహనరాకపోకలు సాగిస్తున్న సమయంలో బ్రిడ్జ్ ఒక్కసారిగా కుప్పకూలింది. ఈ ప్రమాదంలో వంతెనపై ప్రయాణిస్తున్న పలు వాహనాలు నదిలో పడిపోయినట్టు తెలుస్తోంది.ఈ ప్రమాదంలో ముగ్గురు వ్యక్తులు మరణించగా, మరికొందరు నది నీటిలో గల్లంతయ్యారు. సమాచారం అందు కున్న స్థానిక అధికారులు, రెస్క్యూ సిబ్బంది వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని సహాయక చర్యలు చేపట్టారు. ప్రస్తుతం ఘటనా స్థలంలో సహాయక చర్యలు కొనసాగుతున్నా యి. రెస్క్యూ సిబ్బంది ఇప్పటి వరకు నలుగురిని సురక్షితంగా బయ టకు తీసుకువచ్చినట్టి తెలుస్తోంది. కాగా బ్రిడ్జ్ కూలిపోవడానికి గల కారణాలపై అధికారులు దర్యాప్తు చేపట్టారు.

# భారత ఆర్థిక మూలాలపై దెబ్బకొడుతున్న ట్రంప్?



న్యూఢిల్లీ : అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఇటీవల ప్రకటించిన కొత్త టారిఫ్‌లు దేశ వాణిజ్యం రంగంపై గణనీయమైన ప్రభావాన్ని చూపనున్నాయి. ప్రత్యేకించి కాపర్, ఫార్మాసూటికల్స్ ఎగుమతులపై ఈ టారిఫ్ భారత్ కు పెను సవాలుగా మారడం ఖాయంగా కనిపిస్తోంది.ఉక్కు, అల్యూమినియంపై విధించిన టారిఫ్ తర్వాత ఇప్పుడు కాపర్ పై 50 శాతం టారిఫ్ విధించారు డొనాల్డ్ ట్రంప్. 2024-25 ఆర్థిక సంవత్సరంలో ప్రపంచవ్యాప్తంగా రెండు బిలియన్ డాలర్ల విలువైన కాపర్, దాని ఆధారిత ఉత్పత్తులను ఎగుమతి చేసింది భారత్. ఇది రికార్డు.ఈ ఎగుమతుల్లో అమెరికా వాటా 360 మిలియన్ డాలర్ల పైమాటే. అంటే మొత్తం రాగి ఎగుమతుల్లో ఇది 17 శాతం. అమెరికా భారత్ కు మూడవ అతిపెద్ద కాపర్ ఎగుమతి మార్కెట్. కాపర్ ఎగుమతుల్లో సౌదీ అరేబియా- 26, చైనా- 18 శాతం అమెరికా తర్వాతి స్థానాల్లో ఉన్నాయి.మౌలిక సదుపాయాలు, ఇంధనం, తయారీ రంగాల్లో కాపర్ వినియోగం విస్తృతంగా ఉంటోంది. అమెరికాలో డిమాండ్ తగ్గినా కూడా దేశీయ కాపర్ పరిశ్రమపై ఆ ప్రభావం పెద్దగా ఉండకపోవచ్చని, ఈ టారిఫ్ గండం నుంచి భారత్ తేలిగ్గానే బయటపడగలదని విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.దేశ ఫార్మాసూటికల్స్ ఎగుమతులపై విధించబోయే టారిఫ్ 200 శాతానికి పైగా ఉండే అవకాశం ఉందని డొనాల్డ్ ట్రంప్ హెచ్చరించారు. ఇది ఇప్పటికప్పుడు కాకపోయినా.. వచ్చే ఏడాది కాలంలో దశలవారీగా పెంచుకుంటూ వెళ్తామని అన్నారు. తమకు ఫార్మా ఉత్పత్తులను ఎగుమతి చేసే భాగస్వామ్య దేశాలకు ఏడాది నుంచి ఏడాదిన్నర గడువు ఇస్తామని, ఆ తర్వాత టారిఫ్‌లు విధిస్తామని ట్రంప్ తేల్చి చెప్పారు.భారత్ కు అమెరికా అతిపెద్ద విదేశీ మార్కెట్. 2025 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు ఫార్మా ఎగుమతులు 9.8 బిలియన డాలర్లకు పెరిగాయి. ఇది అంతకుముందు సంవత్సరం తో పోల్చుకుంటే 21 శాతం అధికం. గత ఆర్థిక సంవత్సరంలో 8.1 బిలియన్ డాలర్ల మేర ఫార్మా ఎగుమతులు నమోదయ్యాయి.దేశ మొత్తం ఫార్మా ఎగుమతుల్లో అమెరికా వాటా 40 శాతం ఉందంటే.. ఈ రంగంలో భారత్ కు ఆ దేశం ఎంత పెద్ద మార్కెట్ అనేది అర్థం చేసుకోవచ్చు. ఈ పరిస్థితుల్లో ఫార్మా, దాని అనుబంధ ఉత్పత్తులపై 200 శాతం టారిఫ్ విధిస్తే- అది దేశ ఫార్మా రంగాన్ని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశాలు లేకపోలేదు.ప్రత్యేకించి- జెనరిక్ ఫార్మా ఇండస్ట్రీ కుదుపులకు లోనయ్యే అవకాశం ఉందనే అభిప్రాయాలు వ్యక్తమౌతోన్నాయి. జెనరిక్ మెడిసిన్.. అమెరికా ఆరోగ్య సంరక్షణ వ్యవస్థకు చవక ధరలకు మందులను అందించడంలో కీలక పాత్ర పోషిస్తోది. ఈ టారిఫ్ అమెరికా వినియోగదారులపై కూడా భారాన్ని మోపవచ్చు.

# మీ దగ్గరున్న కాలం చెల్లిన ట్యాబ్లెట్స్‌ను బయటపడేస్తున్నారా.. అయితే జాగ్రత్త!



న్యూఢిల్లీ : మనం అనారోగ్య సమస్యల నుంచి బటయపడేందుకు ఉపయోగించే కొన్ని ఔషదాలు కొన్ని సార్లు మనతో పాటు జంతువుల ప్రాణాలకు కూడా ప్రమాదాకరంగా మారవచ్చ. ఇది మేం చెబుతున్న విషయం కాదు. మనం నారోగ్యానికి గురైన సమయంలో వాడగా మిగిలిన, గడువు ముగిసినా ట్యాబ్లెట్స్‌ను ఇంటిబయట ఎక్కపడితే అక్క పారేయడం కారణంగా.. అవి చిన్న పిల్లలు, పశువులకు ప్రమాదకరంగా మారుతున్నాయని కేంద్ర ఔషధ ప్రమాణాల నియంత్రణ సంస్థ అధికారులు చెబుతున్నారు. మనం ఇంటి పరిసరాల్లో పడేసిన కాలం చెల్లిన ట్యాబ్లెట్స్‌ను చిన్నారులు కానీ, పెంపుడు జంతువులు కానీ తినడం కారణంగా.. అవి అనారోగ్యానికి గురవుతున్నాయని అధికారులు గుర్తించారు. ఈ నేపథ్యంలో వీటిపై ప్రజల్లో అవగాహన తెచ్చేందుకు అధికారులు కొన్ని సూచనలు చేశారు.మనం ఉపయోగించే హానికరమైన కొన్ని ఔషదాలను పద్ధతి ప్రకారమే పడేయాలని వారు చెబుతున్నారు. ఈ మేరకు కాలం చెల్లిన తర్వాత బయట పడేయకూడని 17 రకాల ఔషదాల జాబితాను అధికారులు విడుదల చేశారు. వీటిలో ముఖ్యంగా మనం తీవ్ర నొప్పి కోసం వాడే ట్రామాడోల్, టాపెంటాడోల్, డయాజెపామ్, ఆక్సికోడోన్, ఫెంటానిల్, మార్ఫిన్ సల్ఫేట్, మెథడోన్ హైడ్రోక్లోరైడ్, హైడ్రోమోర్ఫోన్ హైడ్రోక్లోరైడ్, హైడ్రోకోడోన్ బిటార్ట్రేట్ ,టాపెంటాడోల్, ఆక్సికోడోన్ హైడ్రోక్లోరైడ్ ,ఆక్సికోడోన్, ఆక్సిమోర్ఫోన్ హైడ్రోక్లోరైడ్, సోడియం ఆక్సిబేట్, ట్రామాడోల్, మిథైల్ఫెనిడేట్, మెపెరిడిన్ హైడ్రోక్లోరైడ్ వంటి ఉన్నాయి.పైన సూచించిన ఈ కాలం చెల్లిన, అవసరం లేని ఈ ట్యాబ్లెట్స్ కనుక మీ దగ్గర ఉంటే, వాటిని కవర్‌ల నుంచి తొలగించి, ఆ తర్వాత ఇంట్లోని టాయిలెట్‌లో వేసి ఫ్లష్ చేయమని సీడీఎస్‌సీవో సూచించింది. ఎందుకంటే వాటిని దుర్వినియోగం చేస్తే చాలా ప్రమాదాలు సంభవించవచ్చని అధికారులు భావిస్తున్నారు. ఈ జాబితాలోని ఔషధాలు ఎక్కువగా వ్యసనపరుడైన, దుర్వినియోగానికి గురయ్యే మాదకద్రవ్యాలు ఉన్నందున వాటిని నిషేధించాలని ప్రభుత్వం సిఫార్సు చేసిందని మాక్స్ హెల్త్‌కేర్ డైరెక్టర్ దేవరతి మజుందార్ అన్నారు.

# ప్రియుడి ప్రేమకు బానిసై భార్య దారుణం.. భర్తను అడ్డుతొలగించుకునేందుకు ఏం చేసిందో తెలిస్తే..

అమరావతి :మదనపల్లి మండలం రెడ్డి గాని పల్లెలో 39 ఏళ్ల చంద్రశేఖర్ అనుమానాస్పద మృతి నిప్పు లాంటి నిజాన్ని బయట పెట్టింది. ఈ నెల 3న జరిగిన ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టిన పోలీసులు భర్తను హత్య చేసింది భార్యేనని తేల్చారు. చంద్రశేఖర్ భార్య రమాదేవిని అరెస్ట్ చేసి వాస్తవాలు బయట పెట్టారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రెడ్డి గాని పల్లికి చెందిన చంద్రశేఖర్ రమాదేవిలకు 7 ఏళ్ల క్రితం పెళ్లైంది. వీరికి ఇద్దరు పిల్లలు కూడా ఉన్నారు. రమాదేవి వ్యవసాయ పనులకు వెళ్తుండగా, చంద్రశేఖర్ భావన నిర్మాణ కార్మికుడిగా జీవనం సాగిస్తున్నారు. సాఫీగానే సాగుతున్న వీరి సంసారంలోకి మూడో వ్యక్తి ఎంటర్ అవడం కొంప ముంచింది. రమాదేవికి పక్క గ్రామంలోని యువకుడితో పరిచయం ఏర్పడింది. ఈ పరిచయం కాస్తా ప్రేమగా మారింది.

ప్రియుడితో కలిసి భర్త హత్యకు ప్లాన్..

అయితే గత కొంతకాలంగా భార్య సదురు యువకుడితో ప్రేమాయణం నడుపుతున్న విషయం భర్త చంద్రశేఖర్‌కు తెలిసిపోయింది. దీంతో భార్యాభర్తల మధ్య తరచూ గొడవలు జరుగుతూ వచ్చాయి. భర్త చంద్రశేఖర్‌కు మద్యం అలవాటు అయ్యింది. భార్య రమాదేవి ప్రవర్తనతో విసిగిపోయిన చంద్రశేఖర్ మద్యానికి బానిసగా మారాడు. రోజూ మద్యం ఇంటికి తెచ్చుకొని మత్తులో ఉంటున్న చంద్రశేఖర్ అలవాటు భార్య రమాదేవికి కలిసి వచ్చింది. ఇందులో భాగంగానే భార్యభర్తల మధ్య గొడవలు జరుగుతున్న నేపథ్యంలో



రమాదేవికి ప్రియుడు మరింత దగ్గర అయ్యాడు. పక్క ఊరి యువకుడి ప్రేమకు బానిసైన రమాదేవి భర్త చంద్రశేఖర్ అడ్డును తొలగించుకోవాలని ప్లాన్ చేసింది. ఇందుకు ఆ యువకుడి సహాయం కూడా తీసుకుంది.ఈ మేరకు చంద్రశేఖర్ తెచ్చుకున్న మద్యంలోని విషం కలిపింది. యధావిధిగా రోజు మద్యం తాగే అలవాటున్న చంద్రశేఖర్ తృప్తిగానే లిక్కర్ సేవించి నిద్రపోయాడు. ఇక మత్తులో జారుకున్న భర్తను గొంతు నులిమి ఊపిరాడకుండా చేసింది. దీంతో చంద్రశేఖర్ చనిపోయాడు.

సాధారణ మరణంగా చిత్రీకరించే ప్రయత్నం!

అయితే భర్త చనిపోయాడని తెలిసినా.. ఏమి ఎరగనట్టు రమాదేవి యధావిధి గానే రోజువారి పనికి వెళ్లిపోయింది. ఈ నెల 4న మధ్యాహ్నం భోజనం విరామ సమయంలో ఇంటికి వచ్చి డెడ్ బాడీ చుట్టూ ఉన్న బ్లడ్ మార్క్స్ ను తుడిపేసి తనకే పాపం తెలియదన్నట్లు వెళ్లిపోయింది. తిరిగి సాయంత్రం పక్కా ప్లాన్ తో ఇంటికి వచ్చిన రమాదేవి.. భర్త చనిపోయాడని నానా హంగామా చేసింది. ఏడుస్తూ గగ్గోలు పెట్టి సాధారణ మరణంగా అందరినీ నమ్మించే ప్రయత్నం చేసింది. అయితే చంద్రశేఖర్ మరణ వార్త తెలుసుకొని ఇంటికి చేరుకున్న చంద్రశేఖర్ తమ్ముడు మహేష్‌కు వదిన రమాదేవి వాలకంపై అనుమానం వచ్చింది. చంద్రశేఖర్ శరీరంపై గాయాలను గుర్తించి ఇది సహజ మరణం కాదని హత్యనేనని పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

పోలీసుల విచారణలో వెలుగులోకి అసలు కథ!

బాధితుడి తమ్ముడి ఫిర్యాదుతో రంగంలోకి దిగిన పోలీసులు దర్యాప్తు చేపట్టారు. రమాదేవి వ్యవహారంలోనూ తేడాను గుర్తించిన పోలీసులు తమదైన శైలిలో విచారణ కొనసాగించారు. రమాదేవిని అదుపులోకి తీసుకొని విచారించిన మదనపల్లి రూరల్ సిఐ కళా వెంకటరమణ చంద్రశేఖర్ మర్డర్ మిస్టరీని చేధించారు. వివాహేతర సంబంధానికి అడ్డుగా ఉన్న భర్త చంద్రశేఖర్‌ను హతమార్చేందుకు సహకరించిన ప్రియుడిని కూడా విచారించిన పోలీసులు రమాదేవిపై మాత్రమే హత్య కేసు నమోదు చేశారు. అమెను అరెస్ట్ చేసి జైలుకు తరలించారు. తండ్రి చనిపోవడం, తల్లి జైలుకు పోవడంతో వారి ఇద్దరు పిల్లలు అనాథలుగా మిగిలిపోయారు.

# మెగా డీఎస్సీ ఆన్‌లైన్ పరీక్షల్లో తప్పిదాలు.. సమాధానాల స్థానంలో 'చుక్కలు' దర్శనం! అభ్యర్థుల గగ్గోలు




అమరావతి : మెగా డీఎస్సీ ఆన్‌లైన్ రాత పరీక్షలు గందరగోళంగా మారాయి. ఆన్‌లైన్ పరీక్షలో తప్పిదాలు జరిగాయంటూ పలువురు అభ్యర్థులు లబోదిబోమంటూ సోమవారం పాఠశాల విద్యాశాఖ డైరెక్టరేట్‌కు పోటెత్తారు. తాను అన్ని ప్రశ్నలకు సరైన సమాధానాలు పెట్టినా కేవలం 10 ప్రశ్నలకు మాత్రమే పెట్టినట్లు రెస్పాన్స్ షీట్‌లో వచ్చిందని ఓ అభ్యర్థి గగ్గోలు పెట్టాడు. ప్రశ్నలకు జవాబులు రాకుండా చుక్కలు వచ్చాయని.. కొందరికి ఒక్క ప్రశ్నకు కూడా సమాధానం రాయనట్లు వచ్చిందని మరో అభ్యర్థి ఆవేదన వ్యక్తం చేశారు. సరైన సమాధానాలు గుర్తించినా తప్పుగా చూపుతోందని, అన్ని ప్రశ్నలకు జవాబులు గుర్తించి నా కొన్నింటినే ఆన్సర్ చేసినట్టు నమోదైందని ఆధారాలతో సహా చూపుతున్నారు. దీంతో తమకు న్యాయం చేయాలని అభ్యర్థులంతా సోమవారం రాత్రి డైరెక్టరేట్ ఎదుట ఆందోళనకు దిగారు.కాగా టెట్ పరీక్షలు మాదిరి డీఎస్సీ పరీక్షలు కూడా ఆన్‌లైన్‌లోనే నిర్వహించారు. పీఈటీ, పీడీ పరీక్షలకు 100 మార్కులకు 200 ప్రశ్నలకు 3 గంటల సమయంలో, ఎస్జీటీ, స్కూల్ అసిస్టెంట్ పరీక్షలు 80 మార్కులకుగాను 160 ప్రశ్నలకు 2.30 గంటల్లో పరీక్షలు నిర్వహించారు. ఈ పరీక్షల్లో కంప్యూటర్‌లో కనిపించే మల్టిపుల్ చాయిస్ ప్రశ్నలకు జవాబులు గుర్తించాల్సి ఉంటుంది. జవాబు గుర్తించి సేవ్ చేస్తేనే ఆ ప్రశ్న నమోదవుతుంది. టెట్ పరీక్ష కూడా ఇదే తరహాలో ఉండటంతో అభ్యర్థులు ఎలాంటి సందేహం లేకుండానే పరీక్షలు రాశారు. కానీ తాజాగా విడుదలైన డీఎస్సీ పరీక్షల రెస్పాన్స్ షీట్లు చూసి షాక్ తింటున్నారు. ఒక్కో అభ్యర్థి 160 ప్రశ్నలకు సమాధానాలు గుర్తించినప్పటికీ 20 నుంచి 60 ప్రశ్నలకు అసలు సమాధానాలే గుర్తించనట్టు రావడంతో కంగుతిన్నారు. ఓ అభ్యర్థి 160 ప్రశ్నలకు150కి జవాబులు గుర్తిస్తే.. అందులో కేవలం 10 ప్రశ్నలకే జవాబులు గుర్తించినట్టు రెస్పాన్స్‌షీట్ వచ్చింది. మిగిలిన 140 ప్రశ్నల జవాబులకు చుక్కలు నమోదవడంతో ఖంగుతిన్నాడు. ఇదే సమస్య వందలాది డీఎస్సీ అభ్యర్థులకు ఎదురైంది. ఒకరిద్దరు కాదు ఏకంగా వందలాది అభ్యర్థులు గుర్తించిన జవాబులు కనిపించకుండా మాయం అవడమెంటో తెలియక తికమకపడుతున్నారు.దీనిపై స్పందించిన అధికారులు ఆన్‌లైన్ బ్యాకప్ ఆడిట్ రిపోర్టు తిరగేసి సదరు అభ్యర్థి కేవలం 10 ప్రశ్నలకు మాత్రమే సమాధానాలు రాశాడని, అభ్యర్థి సమాధానాలు గుర్తించకుండా ప్రశ్నపత్రాన్ని స్క్రోల్ చేసుకుంటూ వెళ్లిపోయినట్లు చెప్పడం వింతల్లోనే వింతగా మారింది. అసలెక్కడా జవాబులకు టిక్ మార్కు పెట్టలేదని చెప్పడం గనమార్హం. అందుకే ఆయనకు రెస్పాన్స్ షీట్‌లో 10 ప్రశ్నలకే జవాబులు వచ్చాయని వెల్లడించాడు. మరోవైపు మెగా డీఎస్సీపై సామాజిక మాధ్యమాల్లో వచ్చేవన్నీ వదంతులని, వాటిని నమ్మొద్దని కన్వీనర్ వెంకట కృష్ణారెడ్డి ప్రకటించడం అయోమయానికి దారి తీస్తోంది. ఏళ్లకు ఏళ్లు కష్టపడిన తమ గతేంకావాలంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# పోలీసుల వలయంలో చిత్తూరు- అడుగడుగునా ఆంక్షలమయం



అమరావతి : ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సారథ్యంలో రాష్ట్రంలో అధికారలో ఉన్న తెలుగుదేశం- జనసేన- భారతీయ జనతా పార్టీ సంకీర్ణ కూటమి ప్రభుత్వం..పై వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వరుస పోరాటాలకు దిగారు.ఉమ్మడి గుంటూరు తర్వాత.. తాజాగా చిత్తూరు జిల్లా పర్యటనకు పూనుకున్నారు. చంద్రబాబు సొంత జిల్లా ఇది. నేడు బంగారుపాళ్యం వెళ్లనున్నారు జగన్. మామిడి రైతులను పరామర్శించనున్నారు. వారికి అండగా నిలవనున్నారు. తన సంఘీభావాన్ని తెలియజేయనున్నారు.ఈ నేపథ్యంలో వైఎస్ జగన్ పర్యటనపై అడుగడుగునా పోలీసులు ఆంక్షలు విధించారు. వైఎస్ జగన్ పర్యటనలో పాల్గొనకూడుదని వందలాది మందికి నోటీసులు జారీ చేశారని చిత్తూరు, తిరుపతి జిల్లాలకు చెందిన వైఎస్ఆర్సీపీ నాయకులు ఆరోపిస్తోన్నారు. జగన్ పర్యటనలో పాల్గొన్నవారిపై రౌడీషీట్లు తెరుస్తామని పోలీసులు బెదిరిస్తోన్నారంటూ మండిపడుతున్నారు. బంగారుపాళ్యం మార్కెట్ యార్డుకు రైతులు రాకుండా వీ కోట మండలం కారకుంట వద్ద పోలీసుల తనిఖీలు, వీడియో రికార్డు చేస్తోన్నారని సమాచారం. అలాగే- బైరెడ్డిపల్లి మండలం కైగల్ వద్ద కుప్పం-పలమనేరు జాతీయ రహదారిపై పోలీసులు తనిఖీలు చేపట్టి రైతులను అడ్డుకుంటున్నారని అంటున్నారు.పోలీసుల తీరుపై మాజీ ఉప ముఖ్యమంత్రి నారాయణస్వామి అభ్యంతరం వ్యక్తం చేశారు. దారుణంగా ధరల పతనంతో కుదేలైన మామిడి రైతుల దుస్థితిని నేరుగా తెలుసుకుని వారికి అండగా నిలిచేందుకు బంగారుపాళెం మార్కెట్‌ను సందర్శించడానికి జగన్ వస్తోన్నాడనే కారణంతో టీడీపీ కూటమి సర్కారు అడుగడుగునా అడ్డంకులు సృష్టిస్తోందని నారాయణ స్వామి ఆరోపించారు.జగన్ పర్యటనలకు ప్రజలు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా తరలి వస్తుండటంతో టీడీపీ కూటమి సర్కారు అడుగడుగునా ఆంక్షలు విధిస్తోందని, ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తోందని ఆయన విమర్శించారు. జగన్ ఇటీవల నెల్లూరులో పర్యటించాల్సి ఉన్నా.. హెలికాప్టర్‌కు అనుమతులు ఇవ్వకుండా అడ్డుకున్నారని అన్నారు.ఇప్పుడు బంగారుపాళ్యం పర్యటనను అడ్డుకునేందుకు కుట్రలకు తెర తీశారని నారాయణ స్వామి ధ్వజమెత్తారు. ఎన్ని ఆటంకాలు సృష్టించినా వైఎస్ జగన్ పర్యటనలో ఎటువంటి మార్పులు ఉండవని ఆయన స్పష్టం చేశారు. హెలిప్యాడ్ వద్ద 30, మార్కెట్ యార్డులో 500 మంది మాత్రమే ఉండాలంటూ పోలీసులు ఆంక్షలు విధించడం సరికాదని చెప్పారు.ఇప్పటివరకు వైఎస్సార్ సీపీ కార్యకర్తలు సుమారు 400 మందికి నోటీసులు జారీ చేశారని నారాయణ స్వామి చెప్పారు. బంగారుపాళ్యం వైపు వెళ్లే మార్గంలో వాహనాలను అడ్డుకుంటూ ప్రయాణికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, రైతులు సైతం మార్కెట్‌కు రావద్దని హుకుం జారీ చేసినట్లు ఆరోపించారు.

# మహిళలకు ఉచిత బస్సు పరిధి పాత జిల్లానా ? కొత్త జిల్లానా ?



అమరావతి :ఏపీలో కూటమి సర్కార్ ఎన్నికల హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ పథకం ఈ ఏడాది ఆగస్టు 15 నుంచి అమలు చేసేందుకు సిద్ధమవుతోంది. సూపర్ సిక్స్ హామీ అయిన మహిళలకు ఉచిత బస్సు పథకం అమలు విషయంలో ఇప్పటికే అధికారులు అంచనాలు తయారు చేసి ప్రభుత్వానికి ఇచ్చారు. ఇందులో రాష్ట్ర పరిధిలో ఈ పథకం అమలు చేస్తే ఎంత ఖర్చవుతుంది, అలాగే ఉమ్మడి జిల్లా, కొత్త జిల్లాల పరిధిలో అమలు చేస్తే ఎంతెంత ఖర్చవుతుందన్నది ప్రభుత్వానికి తెలిపారు.ఈ నేపథ్యంలో నిన్న సీఎం చంద్రబాబు శ్రీశైలం పర్యటనలో మహిళలకు ఉచిత బస్సుపై కీలక ప్రకటన చేశారు. జిల్లా పరిధిలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం ఆగస్టు 15 నుంచి కల్పించబోతున్నట్లు ప్రకటించారు. అయితే అవి ప్రస్తుతం అమల్లో ఉన్న కొత్త జిల్లాల పరిధా లేక ఉమ్మడి జిల్లాల పరిధా అన్నది మాత్రం చెప్పడం లేదు. దీంతో కొత్త జిల్లాల పరిధిలో ఈ పథకం అమలు చేస్తే పెద్దగా ప్రయోజనం ఉండబోదన్న చర్చ మొదలైంది.గతంలో ఎన్నికల హామీ ఇచ్చిన సమయంలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం అని మాత్రమే కూటమి ప్రకటించింది. అయితే అది రాష్ట్ర పరిధిలోనా, జిల్లాల పరిధిలోనా, జిల్లాల్లో అయితే కొత్త జిల్లాలా, ఉమ్మడి జిల్లాలా అని ఎక్కడా చెప్పలేదు. దీంతో ఇప్పుడు ఏ పరిధిలో ఈ పథకం వర్తించేస్తారన్న దానిపై మహిళల్లో ఉత్కంఠ నెలకొంది. ఇలాంటి సమయంలో నిన్న సీఎం చంద్రబాబు ఈ పథకం జిల్లాల పరిధి వరకే అని చెప్పేశారు.అయితే ప్రభుత్వ వర్గాల నుంచి అందుతున్న సమాచారం మేరకు అయితే ఉమ్మడి జిల్లాల పరిధిలో మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే అవకాశాలున్నట్లు తెలుస్తోంది. ఎందుకంటే ఎలాగో రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా తిరిగేలా మహిళలకు అవకాశం ఇచ్చే పరిస్థితి లేదు. దీంతో కనీసం ఉమ్మడి జిల్లాల వరకైనా వర్తింపజేస్తే విమర్శలు రాకుండా ఉంటాయని ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. దీనిపై త్వరలో అధికారిక ప్రకటన మాత్రం రావాల్సి ఉంది.

# చంద్రబాబు పాలనపై జగన్ అభిప్రాయం



అమరావతి : వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు, మాజీ శాసన సభ్యుడు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటిపై గుర్తు తెలియని వ్యక్తులు దాడి చేశారు. వీరంగం సృష్టించారు. ఫర్నిచర్ మొత్తాన్నీ ధ్వంసం చేశారు. ఏ వస్తువును కూడా మిగలనివ్వలేదు.సోమవారం రాత్రి నెల్లూరులో ఈ ఘటన చోటు చేసుకుంది. నెల్లూరు కొండయ్యపాలెం గేట్ అంబేద్కర్ భవన్ సమీపంలోని సుజాతమ్మ కాలనీలో నివసిస్తోన్నారు నల్లపరెడ్డి. రాత్రి దుండగులు ఆయన ఇంటిపై దాడికి దిగారు. ఇష్టానుసారంగా ప్రవర్తించారు. విలువైన వస్తువులను ధ్వంసం చేశారు.అంతకు ముందు కోవూరులో జరిగిన ఓ సమావేశంలో పాల్గొన్నారు ప్రసన్నకుమార్ రెడ్డి. ఆ సమావేశాన్ని ముగించుకుని ఇంటికి తిరిగి వచ్చిన కొద్దిసేపటికే ఈ సంఘటన జరిగింది. ఈ సమావేశంలో తెలుగుదేశం పార్టీకి చెందిన కోవూరు శాసన సభ్యురాలు వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డిపై విమర్శలు చేశారని, దాని తరువాతే ఈ ఘటన జరిగినట్లు వైఎస్ఆర్సీపీ నాయకులు ఆరోపిస్తోన్నారు.వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు నిరసగా ఆమె వర్గీయులు, అనుచరులు ఈ ఘోరానికి పాల్పడినట్లు చెబుతున్నారు. సమాచారం అందుకుని పోలీసులు ప్రసన్న కుమార్ రెడ్డి ఇంటికి చేరుకునే లోపే దుండగులు అక్కడి నుంచి వెళ్లిపోయారు. ఈ ఘటనపై కేసు నమోదు చేశారు.ఈ ఘటనపై తాజాగా వైఎస్ఆర్సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి స్పందించారు. చంద్రబాబు దుర్మార్గపు పాలనకు ఇది నిదర్శనమని అన్నారు. చంద్రబాబు పాలన మొత్తం కూడా మూడు హత్యలు, ఆరు హత్యాయత్నాలు, 12 దాడులుగా కొనసాగుతోందని విమర్శించారు.నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డిపై హత్యాప్రయత్నమే లక్ష్యంగా ఆయన ఇంటిపై ఈ దాడి జరిగిందని, దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నానని జగన్ అన్నారు. వయోధిక వృద్ధురాలైన ప్రసన్నకుమార్ రెడ్డి తల్లిని భయభ్రాంతులకు గురిచేస్తూ టీడీపీకి చెందిన రౌడీలు చేసిన బీభత్సం, విధ్వంసం, ప్రజాస్వామ్యంపై చేసిన ఒక భయంకరమైన దాడిగా జగన్ అభివర్ణించారు.ఆరుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన ప్రసన్న కుమార్ రెడ్డిని అంతం చేయాలనే ఉద్దేశంతోనే టీడీపీ మూకలు, పోలీసుల సమక్షంలో ఈ దాడికి పాల్పడ్డారని స్పష్టంగా తెలుస్తోందని, తెలుగు రాష్ట్రాల్లో ఒక రాజకీయ నాయకుడు లక్ష్యంగా ఇలాంటి దాడి చేయడాన్ని గతంలో ఎప్పుడూ ఎక్కడా చూసి ఉండమని జగన్ చెప్పారు.రెడ్ బుక్ రాజ్యాంగంలో మునిగి తేలుతున్న చంద్రబాబు ప్రతిచోటా తన పార్టీకి చెందిన రౌడీలతో ఇలాంటి దాడులు చేయిస్తూ పైశాచిక ఆనందం పొందుతున్నారని జగన్ ధ్వజమెత్తారు. చిత్తూరు జిల్లాలో తీవ్రంగా నష్టపోయిన మామిడి రైతులను పరామర్శిస్తూ ప్రతిపక్షనేతగా తలపెట్టిన తన పర్యటన నుంచి ప్రజల దృష్టి మరల్చడానికే ఈ దాడికి పాల్పడినట్లు ఆరోపించారు.ఒక పథకం ప్రకారం వివాదాన్ని సృష్టించి, దాన్ని అడ్డం పెట్టుకుని ఈ భయంకరమైన దాడికి పాల్పడి, దాని మీదే రాష్ట్రం అంతా మాట్లాడుకునేలా చేయాలని, ప్రజా సమస్యలేవీ బయటకు రాకూడదంటూ చేసిన కుట్ర అని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు తన హింసాత్మక విధానాలు, దాడులు, కక్ష రాజకీయాల ద్వారా ప్రతిపక్షం గొంతు నొక్కలేరనే విషయాన్ని గుర్తించాలని చెప్పారు.

# మందుబాబులకు బిగ్ అలర్ట్ - మద్యం అమ్మకాల్లో కొత్త ట్విస్ట్, రివర్స్ ట్రెండ్..!



అమరావతి : ఏపీలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసికంలో భారీగా ఆదాయం సమకూరింది. మద్యం అమ్మకాల్లో టాప్ లో తిరుపతి ఉండటం ఇప్పుడు ఆసక్తి కరంగా మారింది. చివరి స్థానంలో అల్లూరి జిల్లా ఉంది. కాగా, అదనపు విక్రయాలతో అధికంగా ఆదాయం వచ్చిందని చెబుతున్న ఎక్సైజ్ అధికారులు.. కీలక అంశాలను గుర్తించారు. దీంతో పాటుగా నకిలీ మద్యం అమ్మకాలు.. బార్లలో సాగుతున్న అనధికార విక్రయాల పైన ఎక్సైజ్ శాఖ కీలక నిర్ణయాలకు సిద్ధమైంది.

పెరిగిన ఆదాయం : ఏపీలో మద్యం అమ్మకాలు భారీగా పెరిగాయి. బీరు అమ్మకాలు ఏకంగా 129శాతం పెరగడం ఇదే తొలి సారి. లిక్కర్ విక్రయాలు దాదాపు 24శాతం పెరిగాయి. వీటి ద్వారా ఈ ఏడాది ఏప్రిల్ నుంచి జూన్ వరకు మొదటి క్వార్టర్‌లో భారీగా అమ్మకాలు పెరగడంతో ప్రభుత్వానికి ఆదాయం సమకూరినట్లు ఎక్సైజ్ శాఖ లెక్కలు స్పష్టం చేస్తున్నాయి. గత ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో 82.98 లక్షల కేసుల మద్యం అమ్మితే, ఈ ఆర్థిక సంవత్సరంలో 102.7 లక్షల కేసుల మద్యం అమ్ముడైంది. అంటే 23.77 శాతం పెరిగింది. బీరు గతేడాది మొదటి క్వార్టర్‌లో 28.22 లక్షల కేసులు అమ్మితే, ఈ ఏడాది మొదటి క్వార్టర్‌లో 64.6లక్షల కేసులు అమ్మారు. దీంతో గతేడాది 6,050.87కోట్ల ఆదాయం వస్తే, ఈ ఏడాది 6,899 కోట్లు వచ్చింది. ఆదాయం 14.02 శాతం పెరిగింది. నెలకు రూ.2300 కోట్ల ఆదాయం సమకూరినట్లు తెలుస్తోంది.

అమ్మకాలు పెరిగినా: అమ్మకాలు పెరిగితే అంతే స్థాయిలో ఆదాయం కూడా పెరగాలి. కానీ అమ్మకాల విలువ 11.33 శాతం, ఆదాయం 14.02శాతం మాత్రమే పెరిగింది. ప్రభుత్వం రూ.99 బ్రాండ్లను తీసుకొచ్చింది. ఆ బ్రాండ్ల అమ్మకాలు మొత్తం మార్కెట్ విలువలో దాదాపు 30శాతంగా ఉన్నాయి. దీంతో అమ్మ కాలు పెరిగినా.. విలువ, ఆదాయంలో అది కనిపించడం లేదు. అమ్మకాల్లో తిరుపతి టాప్‌లో నిలిచింది. మొదటి క్వార్టర్‌లో ఈ జిల్లాలో ఏకంగా రూ.494 కోట్ల అమ్మకాలు నమోదయ్యాయి. ఆ తర్వాత విశాఖపట్నంలో రూ.492 కోట్లు, నెల్లూరులో రూ.416కోట్లు, ఎన్టీఆర్‌లో రూ.408 కోట్ల మద్యం అమ్మకాలు జరిగాయి. అత్యల్పంగా అల్లూరు సీతారామరాజు జిల్లాలో రూ.71కోట్ల మద్యం అమ్ముడైంది. పార్వతీపురం మన్యంలో రూ.110 కోట్లు మాత్రమే అమ్మారు.

అక్కడ రివర్స్ ట్రెండ : అన్ని జిల్లాల్లో అమ్మకాల విలువ పెరిగితే ఒక్క పశ్చిమగోదావరి జిల్లాలో 2.34శాతం అమ్మకాలు తగ్గాయి. ఈ జిల్లాలో నకిలీ మద్యం అమ్మకాలు పెరగడం దీనికి కారణంగా అధికారులు గుర్తించి నట్లు తెలుస్తోంది. జిల్లాస్థాయిలో ఎక్సైజ్ శాఖ అధికారుల మధ్య సమన్వయం ఒక ముఖ్య స్థానంలో ఉన్న అధికారి కారణంగా దెబ్బ తిన్నతిన్నట్లు ప్రచారం సాగుతోంది. ఫలితంగా రాష్ట్రమంతా ఒక దారిలో వెళ్తుంటే, పశ్చిమ రివర్స్ ట్రెండ్‌లో నడుస్తోందని చెబుతున్నారు. ఇక, బార్ లైసెన్సీలు ఇష్టారాజ్యంగా మద్యం అమ్ముతున్నారు. నిబంధనల ప్రకారం బార్‌లోనే మద్యం సేవించాలి. కానీ చాలావరకు బార్ల లైసెన్సీలు షాపుల తరహాలో బయటకు మద్యం సీసాలు అమ్మేస్తున్నారు. అధికా రులు పట్టించుకోకపోవటం వలన కొన్ని బార్లలో 24గంటలూ మద్యం దొరుకుతోందనే విమర్శలు ఉన్నాయి.

# వర్మ చేతికే పిఠాపురం - బీజేపీ, జనసేన నియోజకవర్గాల్లో చంద్రబాబు మార్క్ నిర్ణయం..!



అమరావతి : ఏపీ రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. కూటమిలో కొనసాగుతూనే మూడు పార్టీలు సొంతంగా బలం పెంచుకోవటం పైన ఫోకస్ చేస్తున్నాయి. కీలక నిర్ణయాలు అమలు చేస్తు న్నాయి. బీజేపీ, జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో పార్టీ బలోపేతంపై టీడీపీ అధిష్ఠానం దృష్టి సారించింది. చంద్రబాబు కొత్త వ్యూహాలను అమలు చేస్తున్నారు. కీలక కసరత్తు చేస్తున్నారు. ముఖ్యులకు బాధ్యతలు అప్పగిస్తున్నారు. ఈ మేరకు ఆ నియోజకవర్గాల్లో టీడీపీ నిర్ణయాలు ఆసక్తి కరంగా మారుతోంది.

మిత్రపక్షాల నియోజకవర్గాల్లో : టీడీపీ అధినేత చంద్రబాబు మిత్రపక్షాల ఎమ్మెల్యేలుగా ఉన్న నియోజకవర్గాల పైన ఫోకస్ చేసారు . అక్కడ పార్టీ బలోపేతం దిశగా కసరత్తు మొదలు పెట్టారు. అందులో భాగంగా నియోజ కక వర్గ ఇన్‌చార్జుల నియామకం పైన నిర్ణయాలు తీసుకుంటున్నారు. ఆ నియోజకవర్గాల్లో ప్రస్తుతం పార్టీ సమన్వయకర్తలు ఉన్నా.. వారు పూర్తి స్థాయిలో పార్టీ కార్యకలాపాలు చేపట్టకపోవడం.. మిత్ర పక్షాలతో సమన్వయలోపం వంటి కారణాలతో కొత్త ఇన్‌చార్జులను నియమించాలని డిసైడ్ అయ్యా రు. 2024 ఎన్నికల్లో జనసేన 21, బీజేపీ 8 అసెంబ్లీ నియోజకవర్గాల్లో విజయం సాధించింది. అదే విధంగా బద్వేలు, అరకు సీట్లలో బీజేపీ ఓడిపోయింది.

వర్మకే బాధ్యతలు : కాగా, ఈ 31 స్థానాల్లో ఇప్పుడు టీడీపీ సమ న్వయకర్తలున్నా పార్టీ కార్యకర్తలను పెద్దగా పట్టించుకో వడం లేదన్న విమర్శలున్నాయి. దీంతో కేడర్ బలహీనపడే ప్రమాదం ఉందని భావించిన నాయ కత్వం పూర్తిస్థాయి ఇన్‌చార్జుల నియామ కంపై కసరత్తు మొదలు పెట్టారు. పార్టీ ఇంఛార్జ్ ల నియా మకం పైన చంద్రబాబు ఆచి తూచి నిర్ణయాలు తీసుకుంటున్నారు. వివాదాలకు తావు లేకుండా మిత్రపక్షాలతో సమన్వయం చేసుకుంటూ పార్టీ కోసం కోసం పని చేసే నేతలకు ప్రాధాన్యత ఇస్తు న్నారు. పిఠాపురం నియోజకవర్గం బాధ్యతలను మాజీ ఎమ్మెల్యే ఎస్వీఎసఎన్ వర్మకు అప్పగించా లని నిర్ణయించారు. వర్మ తనకు ఎమ్మెల్సీ ఇవ్వలేదన్న అసంతృప్తితో ఉండడంతో ఆయన్ను ఇటీవల చంద్రబాబు పిలిపించుకుని మాట్లాడారు. నియోజకవర్గంలో జనసేన శ్రేణులతో సమన్వ యం చేసుకుంటూనే టీడీపీని బలోపేతంపై దృష్టి సారించాలని దిశానిర్దేశం చేశారు.

ఆ నియోజకవర్గాల్లో : ఇక, జనసేన ఎమ్మెల్యేలు ఉన్న కాకినాడ రూరల్‌లో ప్రస్తుతం సమన్వయకర్తగా పిల్లి అనంతలక్ష్మి, సహాయ సమన్వయకర్తగా కటకంశెట్టి బాబీ ఉన్నారు. పిల్లి వర్గంపై స్థానికంగా టీడీపీ శ్రేణుల్లో వ్యతి రేకత ఉందని.. దీంతో బాబీకి బాధ్యతలు అప్పగించే అవకాశముందని అంటున్నారు. అనపర్తి ఇన్‌చార్జిగా ప్రస్తుత బీజేపీ ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తనయుడు మనోజ్‌ను నియమించ నున్నారు. రాజోలు ఇన్‌చార్జిగా గుబ్బల శ్రీనివాస్, విజయవాడ పశ్చిమ-మాజీ ఎమ్మెల్సీ బుద్ధా వెంకన్న, తిరుపతి-సుగుణమ్మ, అవనిగడ్డలో బొబ్బా గోవర్ధన్‌కు బాధ్యతలు అప్పగించే అవకాశం ఉందని సమాచారం. మిగిలిన నియోజకవర్గాల్లోనూ త్వరలోనే ఇంఛార్జ్ లను ఖరారు చేసే అవకాశం కనిపిస్తోంది.

# IAF Fighter Jet Crashes in Rajasthan's Churu, Probe Ordered

An Air Force fighter jet met with an accident in Churu, Rajasthan, on Wednesday, July 9. The incident has caught significant attention as it unfolds. Details regarding the crash are still emerging, and authorities are actively investigating the situation to determine the cause.The crash site has been secured by local authorities and emergency services are on the scene. Efforts are underway to assess any potential damage or casualties resulting from the incident. The priority remains ensuring safety and gathering information for a comprehensive investigation.

Investigation Underway

Officials have initiated a thorough investigation to understand what led to the crash. The Air Force is collaborating with local agencies to gather evidence and witness statements. This process is crucial for identifying any technical or human errors that might have contributed to the accident.As part of standard procedure, a team of experts is examining the wreckage. They aim to piece together events leading up to the crash. This analysis will help in formulating preventive measures for future operations.

Public Safety Measures

In light of the crash, authorities have advised residents in nearby areas to remain cautious. Safety protocols are being reinforced to prevent any secondary incidents. The community's cooperation is vital during this period of heightened alertness.The Air Force has assured that all necessary steps are being taken to address public concerns. Updates will be provided as more information becomes available from ongoing investigations.This incident highlights the importance of stringent safety checks and protocols in aviation operations. Ensuring pilot training and aircraft maintenance remain top priorities for preventing such occurrences in the future.The




situation continues to develop, with more details expected soon. Authorities are committed to transparency and will keep the public informed as they work towards resolving this matter.

# Bridge Collapse In Vadodara: Multiple Vehicles Plunge Into River, 9 Dead




In a tragic incident early Tuesday morning, a section of the decades-old Gambhira bridge collapsed over the Mahisagar river in Gujarat's Vadodara district, sending four vehicles plunging into the water below. Initial reports suggested that three people died in the accident, but now the toll has been updated to 9. Several others got injured and were rescued in a critical situation by locals and emergency services officers.The collapse occurred around 7:30 am near Mujpur village, along a busy state highway. Two trucks, a Bolero, and another jeep were crossing the bridge when it suddenly gave way. Eyewitnesses say the vehicles fell on either side of the broken structure into the fast-moving river.Villagers from Mujpur and surrounding areas were among the first to respond, rushing to the scene and entering the river to help pull survivors from the submerged vehicles. Emergency teams, including ambulances and divers, soon joined the effort. Four people were rescued, while search operations are ongoing for anyone still missing.As the news spread, grief quickly turned to outrage. Locals accused the authorities of ignoring repeated warnings about the deteriorating condition of the 45-year-old bridge. "We had raised complaints many times, but no one took action," said a resident, pointing to visible cracks and rusted joints that had gone unrepaired for years.Officials, including Padra Mamlatdar and senior police officers, arrived shortly after to supervise rescue efforts and launch an investigation. Divers continue to scour the riverbed, while cranes attempt to retrieve the wreckage.The bridge, which connected Padra to Anand district, had long been considered unsafe for heavy traffic. Its collapse has prompted renewed demands for accountability and urgent infrastructure inspections across Gujarat to prevent such avoidable disasters in the future.

# Digestive Cancer Time Bomb: 15 Million at Risk, Asia Hit Hardest



A recent study has highlighted a concerning trend, predicting that 15 million individuals born between 2008 and 2017 will face digestive system-related cancer at some point in their lives. China and India are expected to lead in the number of cases. The study analysed cancer statistics from 185 countries, revealing that two-thirds of these cases will occur in Asia, with the remainder in America and Africa.

Focus on Asia's Cancer Statistics


Researchers estimate that out of the projected 15.6 million global digestive system cancer cases, Asia will account for 10.6 million. Specific ally, India and China are anticipated to contribute significantly, with approximately 6.5 million cases combined. This highlights the urgent need for targeted healthcare strategies in these regions to address this growing concern.The study emphasises the importance of timely diagnosis and treatment, suggesting that up to 75% of these cancer cases could be prevented with early intervention. This underscores the critical role of healthcare systems in implementing effective screening and treatment protocols to mitigate the impact of this disease.

Global Implications and Preventive Measures

The findings serve as a wake-up call for global health authorities to prioritise research and resources towards combating digestive system cancers. By focusing on early detection and comprehensive treatment plans, many lives can be saved, particularly in high-risk areas like Asia. Collaborative efforts between countries could enhance the effectiveness of these initiatives.This research provides valuable insights into the future burden of digestive system cancers worldwide. It calls for increased awareness and proactive measures to address this looming health challenge effectively. By understanding regional disparities and focusing on prevention, significant progress can be made in reducing cancer incidence globally.

# Layoffs in tech: Can We Blame AI?

The volume of layoffs in the tech industry is constantly rising, and it is leading to ultimate depressive tendencies in the working environment. Several people across the globe are experiencing severe depression due to the upscaling of the artificial intelligence mechanisms.But is it right to blame the artificial intelligence as a product for loss of jobs? Here is a detailed look into the story.Artificial intelligence is quickly changing the job market and creating a lot of stress for many workers, especially those in entry-level white-collar jobs like data entry and customer service. People are starting to feel anxious and scared about losing their jobs, even if it hasn't happened yet.This feeling is known as "anticipatory grief," where the fear of future loss causes sadness and worry in the present.Experts believe that nearly half of these jobs could disappear within the next five years as AI becomes more advanced and capable of doing tasks that humans used to handle. This isn't just about losing income.For many people, their job gives them a sense of purpose, structure, and identity. When that's taken away or feels at risk, it can deeply affect their mental and emotional health.To handle this change in a healthy way, people need to focus on building skills that AI cannot replace, such as empathy, creativity, emotional intelligence, and trust. It's also important to keep learning and adapting, so they're ready for future roles.Companies should focus not just on profits but also on creating workplaces where employees feel respected, supported, and safe to grow. Governments should treat this shift as an urgent issue. They need to improve education, offer better support for those who lose jobs, make clear rules for how AI is used, and share positive, hopeful messages about the future.AI itself is not bad. It can be a powerful tool to make life better, but only if it's used in a way that supports people instead of replacing them. If handled with care, AI can help create a better future without taking away the things that make us human.



# Sabih Khan Takes Over as Apple COO in Strategic Power Shift

Apple has announced a leadership change, appointing Sabih Khan as the new Chief Operating Officer (COO). Khan will succeed Jeff Williams, who will continue to report to CEO Tim Cook and oversee Apple's design team and Apple Watch. This transition is part of a long-planned succession strategy. Khan, currently the senior vice president of operations, will assume his new role later this month.Khan's journey with Apple began in 1995 when he joined the procurement team after working at GE Plastics. His career at Apple spans three decades, during which he has been instrumental in shaping the company's global operational strategy and bringing innovative products to market. In 2019, he was appointed senior vice president of operations, reporting directly to Jeff Williams.

Sabih Khan's Background

Born in Moradabad, Uttar Pradesh in 1966, Khan moved with his family to Singapore during his school years before relocating to the United States. He holds dual bachelor's degrees in economics and mechanical engineering from Tufts University and a master's degree in mechanical engineering from Rensselaer Polytechnic Institute (RPI) in New York.In his current role, Khan oversees Apple's global supply chain and supplier responsibility programmes. He has also led efforts to establish partnerships with green manufacturing suppliers and adapt supplier operations during the COVID-19 pandemic.

Tim Cook's Praise for Khan

Apple CEO Tim Cook commended Khan as a key architect of Apple's supply chain. Cook highlighted Khan's contributions to advanced manufacturing technologies and expanding US manufacturing. "Sabih is a brilliant strategist who has been one of the central architects of Apple's supply chain," said Cook.Cook also noted that under Khan's leadership, Apple's carbon footprint has reduced by over 60 per cent due to his focus on environmental sustainability. "Above all, Sabih leads with his heart and his values, and I know he will make an exceptional chief operating officer," Cook added.The transition marks a significant step for Apple as it continues its commitment to innovation and sustainability under new leadership. As COO, Khan is expected to further enhance Apple's operational strategies while maintaining its reputation for cutting-edge technology.

# Global Billionaire Rankings 2025: Surges, Slips & Surprises



Global business leaders and budding entrepreneurs have been expanding their wealth through innovative strategies. According to Forbes, the number of billionaires worldwide is expected to reach 3,028 by 2025, with their combined wealth valued at $16.1 trillion. This growth highlights the increasing financial prowess of these individuals.Elon Musk remains the world's richest person, as per Forbes' July 2025 report. However, his wealth has decreased by $16 billion since June, now standing at $407 billion (approximately ?34.6 lakh crore). Musk has maintained his top position since surpassing the $400 billion milestone in May 2024.

Shifts Among Top Billionaires

Larry Ellison, co-founder of Oracle, has climbed from fourth to second place. Oracle's shares surged by 32% since June, adding $56 billion to Ellison's fortune. Meanwhile, Jensen Huang, CEO and co-founder of Nvidia, saw his wealth increase by $20 billion, moving him from 11th to 10th place among the world's richest.The collective wealth of the top ten billionaires increased by $100 billion compared to June 1st, reaching a total of $2 trillion. Except for Bernard Arnault from France, all other top ten billionaires are Americans.

Bill Gates Exits Top Ten

Bill Gates, co-founder of Microsoft, is no longer in the top ten list due to a nearly 30% drop in his wealth within seven days. His fortune now stands at $124 billion after losing $52 billion. Gates plans to donate most of his wealth through the Gates Foundation over the next two decades.Mukesh Ambani ranks 15th globally with a fortune close to $116 billion. He is the only Asian in the exclusive club of those with over $100 billion (around ?8.85 lakh crore).The shifting dynamics among these wealthy individuals reflect broader economic trends and personal decisions impacting their fortunes.

# Sharp Drop in US Student Visas for Indians Amid Tighter Vetting




Recent data from the US Department of State indicates a significant drop in student visas issued to Indian students at the start of this season. From March to May, only 9,906 F-1 visas were granted to Indian students. This is a 27% decrease compared to the same period last year and even lower than during the COVID-19 pandemic.In the academic year 2023-2024, Indians surpassed Chinese students as the largest group studying in the US. The Open Doors 2024 data highlights this shift. Previously, Chinese students held the top spot, but now Indian students have taken over.

Visa Application Process


The US diplomatic representative recently emphasized the importance of applying for visas promptly. "Our visa issuance process is crucial for national security and public safety. Applic ants should apply as soon as possible," they stated. Overseas posts have begun scheduling non-immigrant visas, and applicants are advised to check appointment availability on embassy websites.The Trump administration's actions against international students and visa cancellations for those involved in pro-Palestinian protests have made students cautious. Indian students were among those affected by these measures. Additionally, from May 27 to June 18, visa applications were halted for two weeks due to stringent social media vetting process es.The usual busy season for student visas is between March and July, coinciding with the August/ September semester start. However, this year saw a decline in numbers during March -May compared to previous years: 10,894 visas in 2022, 14, 987 in 2023, and 13,478 in 2024.The US representative added that they are working diligently on completing thorough vetting processes for visa applications to ensure no issues arise from applicants entering the country.

# Illegal U.S. Citizenship? Beware! It's Going To Be Tough!




The Donald Trump administration in the United States has been taking pretty significant measures against legal immigration. It has now been confirmed that immigration authorities are cracking down on naturalised United States citizens who had acquired citizenship through illegal means. The U.S. Department of Justice has announced that it will now prioritize revoking the citizenship of naturalized Americans who are found to have gained citizenship through fraud, false information, or later committed serious crimes.This includes people involved in terrorism, gang activity, war crimes, sexual abuse, drug trafficking, and financial fraud. A recent memo from the Justice Department directs its lawyers to treat denaturalization cases as a high priority. The government says it wants to ensure that only deserving individuals keep their U.S. citizenship.Earlier, these cases were rare, but now the DOJ wants to increase such actions, especially against people who may pose a threat to national security or public safety. One such case already happened where a man was stripped of his U.S. citizenship after hiding his past criminal record.Legal experts are worried that this policy could be used unfairly. Some say the rules are too vague and could lead to innocent people losing their citizenship. Others fear it may discourage immigrants from applying for citizenship due to fear of future legal trouble. Critics also point out that people in these civil cases don't get a free lawyer, making it harder to defend themselves.This move could impact millions of naturalized U.S. citizens if not applied carefully. This is going to be the case with the immigration policies starting from now as the Donald Trump administration is going particularly hard against the immigration population.







# నల్ల చీర కట్టిన తెల్ల పిల్ల



చైల్డ్ ఆర్టిస్ట్‌గా బాలీవుడ్‌లో 1997లోనే ఎంట్రీ ఇచ్చిన ఫాతిమా సనా షేక్ 'దంగల్'తో పాన్ ఇండియా రేంజ్‌లో గుర్తింపు దక్కించుకుంది. ఆమీర్ ఖాన్ కూతురు పాత్రలలో దంగల్‌లో కనిపించిన ఫాతిమా సనా షేక్ నటనతో మెప్పించింది. గీతా ఫోగట్ పాత్రకు ఫాతిమా సనా షేక్ చేసినట్లుగా మరే నటి న్యాయం చేసి ఉండక పోవచ్చు అనేది చాలా మంది అభిప్రాయం. దంగల్ సినిమాలో ఆమీర్ ఖాన్ కూతురు పాత్రలో నటించిన ఫాతిమా ఆ వెంటనే ఆయనకు జోడీగా హీరోయిన్‌గా నటించిన విషయం తెల్సిందే. ఫాతిమా సనా షేక్ సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేయడం మాత్రమే కాకుండా, బోల్డ్ పాత్రల్లో నటించడం ద్వారా గుర్తింపు దక్కించుకుంది.రెగ్యులర్‌గా సోషల్ మీడియాలో అందాల ఆరబోత ఫోటోలను షేర్ చేస్తూ ఉంటుంది. నెట్టింట ఈమె షేర్ చేసే ఫోటోలు వీడియోలు ఎప్పటికప్పుడు వైరల్ అవుతూనే ఉన్నాయి. తాజాగా మరోసారి ఫాతిమా సనా షేక్ తన అందమైన ఫోటోలను షేర్ చేయడం ద్వారా వార్తల్లో నిలిచింది. ఈసారి బ్లాక్ చీర కట్టిన ఫాతిమా చూపు తిప్పనివ్వడం లేదు. ఆకట్టుకునే అందం తో పాటు, మంచి ఫిజిక్ ఈ అమ్మడి సొంతం అని ఇప్పటికే పలు సార్లు నిరూపితం అయ్యింది. ఎప్పుడూ మోడ్రన్ డ్రెస్‌లో ఆకట్టుకునే ఫాతిమా ఈసారి అంతకు మించి అన్నట్లుగా చీర కట్టులో కనిపిస్తుంది. ఫాతిమా సనా షేక్ నెట్టింట షేర్ చేసిన ఈ నల్ల చీర కట్టు ఫోటోలు వైరల్ అవుతున్నాయి.సింపుల్ అండ్ స్వీట్ లుక్‌లో ఫాతిమా సనా షేక్ ఫోటోలు ఎప్పటికప్పుడు వైరల్ కావడం మనం చూస్తూ ఉంటాం. కొందరు హీరోయిన్స్ ఫోటో షూట్స్ చాలా హంగామాగా ఉంటాయి. కానీ ఫాతిమా సనా షేక్ ఫోటో షూట్స్ చాలా సింపుల్‌గా ఉంటాయి. అయినా కూడా వైరల్ కావడానికి ఆమె అందం కారణం. ఎలాంటి ఔట్ ఫిట్‌లో అయినా భలే అందంగా ఉందే అనిపించుకునే తరహా ఫిజిక్ ఫాతిమా సనా షేక్ ది అంటూ ఆమె అభిమానులు అంటూ ఉంటారు. ఈ మధ్య కాలంలో సినిమాల కంటే వివాదాలతో ఎక్కువగా వార్తల్లో ఉంటున్న ఫాతిమా సనా షేక్ ఇలా అప్పుడప్పుడు అందాల ఫోటోలతోనూ వైరల్ అవుతూ అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.1992లో ముంబైలో జన్మించిన ఫాతిమా ఫోటోగ్రఫీలో ప్రావిణ్యం సొంతం చేసుకుంది. న్యూరోలాజికల్ పరిస్థితులపై అవగాహన పెంచడం కోసం ఎన్నో కార్యక్రమాలు నిర్వహించింది. తాను ఎదుర్కొన్న మూర్ఛ జబ్బు గురించి అవగాహన పెంచడం లో ఫాతిమా సనా షేక్ కీలక పాత్ర పోషించింది. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో ఫాతిమా సనా షేక్ మాట్లాడుతూ తాను విమాన ప్రయాణ సమయంలో పలు సార్లు మూర్ఛ జబ్బుతో బాధ పడినట్లు చెప్పుకొచ్చింది. ఆ సమయంలో తనకు సిబ్బందితో పాటు పలువురు సాయంగా నిలిచారు. కొందరికి అలాంటి సహాయం అందక పోవడంతో మృతి చెందుతున్నారని, వారందరి కోసం తాను అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు ఫాతిమా పేర్కొంది.

## ఆర్‌సీబీ ఆటగాడిపై కేసు.. 10 ఏళ్ల జైలు శిక్ష?




ఓ మహిళను లైంగికంగా వేధించాడన్న ఆరోపణల నేపథ్యంలో రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు(ఆర్‌సీబీ) స్టార్ బౌలర్ యష్ దయాళ్‌పై ఉత్తరప్రదేశ్, ఘజియాబాద్‌లోని ఇందిరాపురం పోలీసులు కేసు నమోదు చేశారు. పెళ్లి పేరుతో తనను మోసం చేశాడని, లైంగిక సంబంధం పెట్టుకున్నాడని ఉజ్వల సింగ్ అనే యువతి ఆన్‌లైన్ గ్రీవెన్స్ పోర్టల్ ద్వారా యూపీ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్‌కు ఫిర్యాదు చేసింది.శారీరకంగా, మానసికంగా తనను వేధించాడని ఆమె ఫిర్యాదులో పేర్కొంది. గత ఐదేళ్లుగా తనను అన్ని రకాలుగా వాడుకున్నాడని, పెళ్లి ప్రస్తావన తీసుకొచ్చే సరికి ముఖం చాటేసాడని తెలిపింది. ఇతర అమ్మాయిలతో కూడా యష్ దయాళ్ సంబంధాలు పెట్టుకున్నాడని ఆరోపించింది. యష్ దయాళ్‌తో జరిపిన చాటింగ్ స్క్రీన్ షాట్స్, ఫోటోలు, వీడియో కాల్ రికార్డ్స్ వంటి పక్కా ఆధారాలు ఉన్నాయని కూడా వెల్లడించింది. రిలేషన్‌లో ఉన్న సమయంలో డబ్బులు తీసుకున్నట్లు కూడా పేర్కొంది. ముందుగా పోలీసులకు ఫిర్యాదు చేస్తే పట్టించుకోలేదని, దాంతోనే ముఖ్యమంత్రి కార్యాలయంలో ఫిర్యాదు చేసినట్లు తెలిపింది. సదరు యువతి ఫిర్యాదుపై స్పందించిన సీఎంవో.. పూర్తి విచారణ జరిపి జూలై 21లోపు నివేదికను సమర్పించాలని పోలీసులను ఆదేశించింది. సీఎంఓ ఆదేశాలతో ప్రాథమిక విచారణ చేపట్టిన పోలీసులు.. భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 69 కింద యష్ దయాళ్‌పై ఎఫ్ఐఆర్ నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నారు. పెళ్లి, ఉద్యోగం లాంటి తప్పుడు వాగ్దానాలతో మోసం చేసిన ఘటనల్లో ఈ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తారు. ఈ సెక్షన్ ప్రకారం నేరం రుజువైతే పదేళ్ల వరకు జైలు శిక్ష తోపాటు జరిమానా విధించే అవకాశం ఉంది. యష్ దయాళ్ తండ్రి ఈ ఆరోపణలను కొట్టిపారేసాడు. ఆ యువతి ఎవరో తమకు తెలియదని చెప్పాడు. యశ్ దయాళ్ మాత్రం ఇప్పటి వరకు స్పందించలేదు.ఐపీఎల్ 2025 సీజన్‌లో యష్ దయాళ్ అద్భుతమైన ప్రదర్శన కనబర్చాడు. 15 మ్యాచ్‌ల్లో 13 వికెట్లు తీసాడు. ఆర్‌సీబీ విజేతగా నిలవడంలో అతని ప్రదర్శన కీలకంగా మారింది. పంజాబ్‌తో జరిగిన ఫైనల్లోనూ యష్ దయాళ్ ఒక వికెట్ తీసాడు. తాజా ఆరోపణలు, కేసు యష్ దయాళ్ కెరీర్‌పై ప్రభావం చూపనుంది.

## తొలి 2 మ్యాచ్‌లలో 3365 పరుగులు.. లార్డ్స్‌లోనూ అదే సీన్ కనిపిస్తుందా?



భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య జరిగిన టెస్ట్ సిరీస్‌లో 2 మ్యాచ్‌లు ముగిసిన తర్వాత ఇరు జట్లు 1-1తో సమంగా ఉన్నాయి. గత రెండు మ్యాచ్‌లలో భారీగా పరుగులు నమోదయ్యాయి. భారత్ వర్సెస్ ఇంగ్లాండ్ టెస్ట్ సిరీస్‌లో ఇప్పటివరకు బ్యాటింగే ఆధిపత్యం చెలాయించింది. రెండు మ్యాచ్‌లలోనూ అనేక మంది ఆటగాళ్లు సెంచరీలు, అర్ధ సెంచరీలు సాధించారు. ఇప్పుడు మూడో టెస్ట్ లార్డ్స్ మైదానంలో జరగనుంది. ఈ మ్యాచ్‌కు ముందు లార్డ్స్ పిచ్ ఎలా ఉండబోతోందో తెలుసుకుందాం.మొదటి టెస్ట్ లీడ్స్ మైదానంలో జరిగింది. ఇందులో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో 471 పరుగులు చేసింది. దీనికి సమాధానంగా ఇంగ్లాండ్ 465 పరుగులు చేయగా.. భారత్ రెండో ఇన్నింగ్స్ 364 పరుగులకే ముగిసింది. ఇంగ్లాండ్ 373 పరుగులు చేసి 5 వికెట్ల తేడాతో మ్యాచ్ గెలిచింది. ఈ విధంగా మొదటి మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదయ్యాయి.రెండో మ్యాచ్ లో టీమిండియా తొలి ఇన్నింగ్స్‌లో 587 పరుగులు చేయగా.. దీనికి సమాధానంగా ఇంగ్లాండ్ 407 పరుగులు చేసింది. టీమిండియా రెండో ఇన్నింగ్స్‌ను 427 పరుగుల వద్ద డిక్లేర్ చేసింది. 608 పరుగుల లక్ష్యాన్ని ఛేదించే క్రమంలో ఇంగ్లాండ్ 271 పరుగులు చేసింది. మొదటి టెస్ట్ మ్యాచ్‌లో మొత్తం 1,673 పరుగులు నమోదవ్వగా.. రెండో మ్యాచ్‌లోని నాలుగు ఇన్నింగ్స్‌లలో మొత్తం 1,692 పరుగులు వచ్చాయి. ఈ విధంగా ఇప్పటివరకు రెండు మ్యాచ్‌లలో మొత్తం 3,365 పరుగులు నమోదయ్యాయి. ఈ రెండు మ్యాచ్‌లలో మొత్తం 11 సెంచరీలు నమోదయ్యాయి.మూడో టెస్టు కోసం లార్డ్స్ పిచ్‌పై మంచి మోతాదులో గడ్డి కనిపిస్తోంది. లార్డ్స్ మైదానంలో పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల ఫాస్ట్ బౌలర్లకు మంచి స్వింగ్ లభిస్తుంది. పిచ్‌పై గడ్డి ఉండటం వల్ల అసాధారణమైన బౌన్స్ కూడా కనిపించవచ్చు. ఇది ప్రారంభంలో బ్యాటింగ్ చేయడం చాలా కష్టతరం చేస్తుంది. అయితే పిచ్ పాతబడే కొద్దీ బ్యాటింగ్ చేయడం సులభతరం అవుతుంది. ఇక్కడ మొదటి ఇన్నింగ్స్‌లో సగటు స్కోరు 310 పరుగులు. చరిత్రలో ఇక్కడ 344 పరుగుల కంటే ఎక్కువ లక్ష్యాన్ని ఎప్పుడూ ఛేదించలేదు. కాబట్టి ఈ మ్యాచ్‌లో బౌలర్లు, ముఖ్యంగా పేసర్లు మెరుగ్గా రాణించే అవకాశం ఉంది. బ్యాటర్లకు ఆరంభంలో కష్టాలు తప్పకపోవచ్చు.

## ఆ స్టార్ హీరోయిన్ పాలిటిక్స్ లోకి రానుందా?



సినీ ఇండస్ట్రీకి సంబంధించిన సెలబ్రిటీలు ఎప్పుడెలా మారుతారో ఎవరూ ఊహించలేరు. అప్పటివరకు డైరెక్టర్ గా ఉన్నవాళ్లు, హీరోలైపోతారు, హీరోలు నిర్మాతలు, డైరెక్టర్లవుతారు. హీరోయిన్లు కూడా అంతే. సక్సెస్ లో ఉన్నంత కాలం సినిమాలు చేసే హీరోయిన్లు ఆ తర్వాత కూడా లైమ్ లైట్ లో ఉండటానికి నిర్మాణం వైపు, బిజినెస్ లేదా ఇంకేదైనా రంగాల వైపు మొగ్గు చూపుతూ ఉంటారు.ఇప్పుడు మలయాళ ముద్దుగుమ్మ కీర్తి సురేష్ గురించి కూడా ఇదే డిస్కషన్స్ జరుగుతున్నాయి. చైల్డ్ ఆర్టిస్ట్ గా ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇచ్చిన కీర్తి ముందు ఫ్యాషన్ డిజైనర్ అవాలనుకున్నారట. కానీ తర్వాత హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చి పాన్ ఇండియా స్థాయిలో పలు సక్సెస్‌ఫుల్ సినిమాలను ఖాతాలో వేసుకున్నారు. ఇదు ఎన్నమాయం సినిమాతో కోలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చిన కీర్తి మొదటి సినిమాతోనే మంచి హిట్ ను అందుకుని ఆ తర్వాత స్టార్ హీరోయిన్ గా మారారు.నేను శైలజతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ ఆ సినిమాతో తెలుగు ఆడియన్స్ లోనూ మంచి గుర్తింపును దక్కించుకున్నారు. ఆ తర్వాత సావిత్రి బయోపిక్ గా తెరకెక్కిన మహానటి సినిమాలో జీవించి ఏకంగా నేషనల్ అవార్డు అందుకున్న కీర్తి రీసెంట్ గా బేబీ జాన్ సినిమాతో బాలీవుడ్ లోకి కూడా ఎంట్రీ ఇచ్చారు. అయితే తన బాలీవుడ్ డెబ్యూ అనుకున్న ఫలితాన్ని అందుకోలేకపోయింది.మొన్నీ మధ్యనే తన ప్రియుడు ఆంటోనీని పెళ్లి చేసుకుని దాంపత్య జీవితంలోకి అడుగుపెట్టిన కీర్తి సురేష్ కు పెళ్లి తర్వాత పెద్దగా ఆఫర్లు రావడం లేదు. ఓ వారం కిందట వచ్చిన ఉప్పు కప్పురంబు కూడా పెళ్లికి ముందు కమిటైన సినిమానే. అయితే సినిమా అవకాశాలు రాకపోయినా కీర్తి బిజీగానే ఉన్నారు. ఇటీవల కీర్తి ఓ ఈవెంట్ కోసం మధురై వెళ్లగా అక్కడ ఆమెను చూసి చాలా మంది టీవీకే టీవీకే అని దళపతి విజయ్ పెట్టిన పార్టీ పేరును కేకలేశారు.అయితే కీర్తిని చూసి ఫ్యాన్స్ అలా అరవడానికి పలు కారణాలున్నాయి. వీరిద్దరూ కలిసి గతంలో రెండు సినిమాలు చేశారు. ఆ సాన్నిహిత్యంతోనే గోవాలో జరిగిన కీర్తి పెళ్లికి కూడా విజయ్ హాజరయ్యారు. అభిమానులు అలా అరుస్తున్నప్పటికీ కీర్తి ఏమీ స్పందించకపోవడంతో ఆమెకు పాలిటిక్స్ పై ఇంట్రెస్ట్ ఉందని, త్వరలోనే ఆమె విజయ్ పార్టీ కండువా కప్పుకుంటుందని సోషల్ మీడియాలో వార్తలొస్తున్నాయి. ఇదిలా ఉంటే తనకు రాజకీయాలపై ఎలాంటి ఆసక్తి లేదని కీర్తి ఓ సందర్భంలో తెలిపారు.

## షాలిని కంబ్యాక్ ఎప్పుడు..?

అర్జున్ రెడ్డి సినిమాతో సక్సెస్ కొట్టిన విజయ్ దేవరకొండ మంచి క్రేజ్ తెచ్చుకున్నాడు. ఐతే ఆ సినిమాలో హీరోయిన్ గా నటించిన షాలిని పాండే మాత్రం కెరీర్ లో సక్సెస్ అవ్వలేకపోయింది. షాలిని తెలుగులో కొన్ని సినిమాలు చేసినా ఆమెకు అంతగా క్రేజ్ రాలేదు. కాస్త బొద్దుగా మారడం సమస్య అయ్యిందని గుర్తించిన ఆమె స్లిమ్ గా మారి షాక్ ఇచ్చింది. ఐతే అలా మారినా కూడా అమ్మడికి ఛాన్స్ లు రావట్లేదు.షాలిని కంబ్యాక్ ఎప్పుడు ఇస్తుందా అని ఆమెని ఇష్టపడే ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. అటు కోలీవుడ్, బాలీవుడ్ లో అమ్మడు చేసిన ప్రయత్నాలు కూడా వర్క్ అవుట్ కాలేదు. ముఖ్యంగా బాలీవుడ్ లో ఎలాంటి సినిమా అయినా, పాత్ర అయినా చేస్తూ వస్తుంది షాలిని కానీ ఎందుకో ఆమెకు అక్కడ లక్ కలిసి రావట్లేదు. టాలీవుడ్ పై స్పెషల్ ఇంట్రెస్ట్ చూపిస్తుంది షాలిని.ఇక్కడ డైరెక్టర్స్ తో రెగ్యులర్



టచ్ లో ఉంటుందని టాక్. పాన్ ఇండియా లెవెల్ లో తెలుగు సినిమాలు చేస్తున్న హంగామా తెలిసిందే. అందుకే షాలిని ఇక్కడ మళ్లీ ఫాం లోకి రావాలని, వరుస ఆఫర్లు అందుకోవాలని ట్రై చేస్తుంది. షాలిని పాండే తిరిగి సినిమా అవకాశాలు అందుకుంటే మాత్రం ఆమె ఫ్యాన్స్ కి పండగ అన్నట్టే.పుష్ప లో శ్రీవల్లి ఛాన్స్ కోసమే షాలిని స్లిమ్ గా మారిందన్న టాక్ సోషల్ మీడియాలో నడుస్తుంది. ఆ వార్తల్లో నిజం ఎంతో తెలియదు కానీ పుష్ప శ్రీవల్లి ఛాన్స్ షాలిని అందుకుని ఉంటే సినిమా వల్ల ఆమెకు డబుల్ క్రేజ్ ఏర్పడేది. కానీ శ్రీవల్లిగా రష్మిక కూడా అదరగొట్టేసిన విషయం తెలిసిందే.సినిమాల్లో ఛాన్స్ లు రావడం అనేది చాలా కష్టం. హిట్ ఫాం లో ఉంటే ఏమో కానీ ఫ్లాపులు పడ్డాక తిరిగి అవకాశాలు దక్కించుకోవడం కష్టమే. సినిమాలు చేస్తూ ఫోటో షూట్స్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది షాలిని.మళ్లీ విజయ్ దేవరకొండ లాంటి హీరో సినిమాల్లో నటిస్తే కానీ షాలిని తిరిగి ఫాం లోకి వచ్చే అవకాశం ఉండదు. ఐతే విజయ్ షాలిని కాంబో సినిమా వచ్చే ఛాన్స్ ఉందా.. అర్జున్ రెడ్డి కాంబినేషన్ రిపీట్ చేస్తే ఆడియన్స్ చూస్తారా అన్నది తెలియాల్సి ఉంది. షాలిని పాండే మాత్రం ఏమాత్రం ఫోకస్ షిఫ్ట్ అవ్వకుండా టాలీవుడ్ లో ఛాన్స్ ల కోసం ప్రయత్నాలు చేస్తూనే ఉంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY CHALLA SRIKANTH, PRINTED AT SRINIVASA PRINTERS D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA WEST,(U) VILLAGE, BAPATLA -522101, GUNTUR DISTRICT, ANDHRA PRADESH, PUBLISHED AT D.NO 7-4-5, NEAR RAMALAYAM TEMPLE, BAPATLA -522101 GUNTUR DISTRICT, ANDHRA PRADESH,
EDITOR : CHALLA SRIKANTH, RNI : APBIL / 2023 / 86665, CELL: 6281086394 , EMIL SRIKANTH9550389070@GMAIL.COM